TGTEL/25/A3603

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

PUBLISHED FROM HYDERABAD AND VIJAYAWADA

హైదరాబాద్ సంపుటి: 01 సంచిక : 310 శనివారం, అక్టోబర్ 03, 2026 పేజీలు :8 వెల.1/-

ఆరోగ్యవంతమైన మెడ్చల్ కోసం నమ్మకమైన వైద్య నిపుణులు

అత్యుత్తమమైన సేవలు,

ప్రతి అడుగులో మరింత శ్రద్ధ.

జైత్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

మా ప్రత్యేకతలు
- అత్యవసర & క్రిటికల్ కేర్
- ప్రమాద సేవలు
- ప్రస్తూతి & గైనకాలజీ
- ఆర్థోపెడిక్స్
- జాయింట్ రీప్లేస్‌మెంట్స్
- జనరల్ మెడిసిన్
- జనరల్ సర్జరీ
- మ్యాక్సిలో ఫేషియల్ సర్జరీ
- పిల్లల వైద్యం & శిశు సంరక్షణ
- న్యూరాలజీ • న్యూరోసర్జరీ
- ప్లాస్టిక్ సర్జరీ • పల్మనాలజీ
- యూరాలజీ • డెర్మటాలజీ
- సైకియాట్రీ • ఫిజియోథెరపీ




నమ్మకమైన వైద్యం | నైతిక వైద్య సేవలు | చికిత్సే ముందుగా | నిపుణుల క్లినికల్ సంరక్షణ

అన్ని ఇన్సూరెన్స్ క్యాష్‌లెస్ సౌకర్యం | 24/7 అత్యవసర సేవలు | అత్యాధునిక అంబులెన్స్

+91 85230 89599 +91 86889 09384

www.jaitrahospitals.com • ITI పక్కన, NH 44, చంద్ర నగర్, మెడ్చల్, తెలంగాణ - 501401.

## విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్.. సెంట్రల్ కిచెన్లపై సీఎం రేవంత్ ఆదేశాలివే




హైదరాబాద్, అక్టోబర్ 2: తెలంగాణలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌కు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్లు పూర్తయ్యేలా చూడాలని.. డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సెంట్రల్ కిచెన్ల ప్రారంభమవ్వాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిని హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా సీఎం సమక్షంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరే కృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది. నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటు కోసం ఈ సంస్థలు సహకారం అందించనున్నాయి. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్‌లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కోసం రూ. 5.17 కోట్ల చెక్కును సీఎం చేతుల మీదుగా హరే కృష్ణ ఫౌండేషన్‌కు జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈవో అనిల్ బాబు అందజేశారు. అలాగే, వికారాబాద్‌లో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రూ. 4 కోట్ల చెక్కును హరే కృష్ణ ఫౌండేషన్‌కు చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి సమంత డే, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ అందించారు. నిధులు అందించిన సంస్థల ప్రతినిధులను రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సమావేశంలో సీఎం మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ట్రాక్ రికార్డును నిర్వహించాలని అన్నారు. విద్యార్థుల శారీరక పెరుగుదల, విద్యా పురోగతి వంటి అంశాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలని సూచించారు. ఆహారంలో ఇచ్చే పదార్థాల క్యాలరీలను లెక్కించడానికి యాప్‌లను ఉపయోగించుకోవాలని తెలిపారు. బ్రేక్‌ఫాస్ట్ వల్ల విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకుంటారని సీఎం అన్నారు. ఆహార నాణ్యత విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రాంతాల వారీగా అక్కడి అలవాట్లకు అనుగుణంగా బ్రేక్‌ఫాస్ట్ తయారు చేయాలన్నారు. సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేస్తామని చెప్పారు. జీవితకాలం కొనసాగే కార్యక్రమం ఇదని.. కాబట్టి అత్యంత జాగ్రత్త వహించాలని వెల్లడించారు. నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్లు పూర్తి అయ్యేలా చూడాలని.. డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సెంట్రల్ కిచెన్ల ప్రారంభమవ్వాలని ఆదేశించారు. సెంట్రల్ కిచెన్లను విద్యార్థులు సందర్శించేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, హరే కృష్ణ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామీజీ పాల్గొన్నారు.

## ప్రజా రవాణాను ఏకీకృతం చేసే దిశగా కీలక అడుగు వేశాం: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, అక్టోబరు 2: హైదరాబాద్‌లో ఆర్టీసీ, మెట్రో ఉమ్మడి కామన్ ట్రావెల్ పాస్ నుంచి అందుబాటులోకి వస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. అన్ని మెట్రోస్టేషన్లలో ఈ పాస్ జారీ చేస్తారని వెల్లడించారు. ఈ పాసుతో ౹ాఖీఖీ పరిధిలోని సిటీ బస్సులు, మెట్రోలో ప్రయాణించవచ్చని చెప్పుకొచ్చారు. ఈ కామన్ పాసుపై సీఎం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.౹ాఖీఖీ పరిధిలోని సిటీ బస్సుల్లో ఈ పాస్ చెల్లుబాటవుతోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. బస్సు ? మెట్రోకు ఇక రెండో టికెట్ అవసరం లేదని తెలిపారు. 25 లక్షలకు పైగా బస్సు ప్రయాణికులకు ఈ కామన్ పాసుతో ప్రయోజనం ఉంటుందని చెప్పుకొచ్చారు. 4.5 లక్షల మంది మెట్రో ప్రయాణికులకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. మెరుగైన లాస్ట్‌మైల్ కనెక్టివిటీపై తాము ఫోకస్ పెట్టామని అన్నారు. ప్రజా రవాణాను ఏకీకృతం చేసే దిశగా కీలక అడుగు వేశామని తెలిపారు. హైదరాబాద్‌ను 'ఫాస్టెస్ట్ సిటీస్'లో ఒకటిగా మార్చడమే అజఖీఇ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.కాగా, ఆర్టీసీ బస్ – మెట్రో రైల్ కలిపి రోజు, నెల వారి పాసులను సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ జారీ చేసింది. ఆర్టీసీ మెట్రో రైల్ జాయింట్ పాసుతో ఆర్టీసీ బస్సు, మెట్రో రైల్లో ప్రయాణించే సదుపాయం కల్పించింది. రోజు వారి పాస్ రూ.400, నెల వారి పాస్ రూ.8500 ఖరారు చేసింది. ఆర్టీసీ బస్సుల్లో ఆన్‌లైన్ టికెటింగ్‌ను ప్రభుత్వం తీసుకువచ్చింది. కండక్టర్‌తో పని లేకుండా మొబైల్లోనే టికెట్ పొందే సదుపాయం కల్పించింది. ఫిజికల్ టికెట్ అవసరం లేకుండా మొబైల్లోనే టికెట్ పొందే సదుపాయం తీసుకువచ్చింది. వారం రోజుల పాసును సైతం ఆర్టీసీ తీసుకువచ్చింది. మీా టికెట్ యాప్ ద్వారా మొబైల్లోనే రోజు వారి టికెట్, డే పాస్, వారం, నెల వారి బస్ పాసులను పొందే సదుపాయాన్ని రాష్ట్ర సర్కార్ కల్పించింది.

## తీర్పు వచ్చే వరకూ ఉప ఎన్నిక వద్దు: ఖైరతాబాద్ పై ఈసీకి హైకోర్టు ఆదేశం

- **దానం నాగేందర్ గెలుపును సవాల్ చేస్తూ 2024లో విజయారెడ్డి ఎన్నికల పిటిషన్.**
- **దానిపై తీర్పు వెలువడేంత వరకూ ప్రస్తుత ఉప ఎన్నిక జరపవద్దని తాజాగా విజ్ఞప్తి**
- **దానం అనర్హుడని తీర్పు వస్తే తానే ఎమ్మెల్యే అవుతానని వెల్లడి**
- **అఫిడవిట్ దాఖలు చేయండి**
- **ఎన్నికల సంఘానికి న్యాయస్థానం ఆదేశం**
- **ఈ నెల 6కు విచారణ వాయిదా.**

హైదరాబాద్ : రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఆసక్తి కలిగిస్తున్న ఖైరతాబాద్ ఉపఎన్నిక వ్యవహారం ఊహించని మలుపు తిరిగింది. ఈ నియోజకవర్గం నుంచి ఎన్నికైన దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా దివంగత నేత పి. జనార్ధన్‌రెడ్డి కుమార్తె పి. విజయారెడ్డి గతంలో దాఖలు చేసిన ఎలక్షన్ పిటిషన్‌పై తీర్పు వెలువడే వరకూ ఉపఎన్నిక నిర్వహించడం సరికాదని హైకోర్టు అభిప్రాయపడింది. ఎన్నికల సంఘం ఈసీ తరపు న్యాయవాది కూడా దీనికి ప్రాథమికంగా అంగీకరించారు. ఈమేరకు, తీర్పు వెలువడేవరకూ ఉపఎన్నిక నిర్వహించబోమంటూ ఈసీ అఫిడవిట్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. పార్టీ మారినట్లు నిరూపణ కావడంతో ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ ఫిరాయింపుల చట్టం ప్రకారం పదవి కోల్పోయిన విషయం తెలిసిందే. ఫలితంగా ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో విజయారెడ్డి పిటిషన్‌తో ఒక్కసారిగా ఈ ప్రక్రియకు బ్రేక్ పడినట్లయింది. ఇదీ నేపథ్యం:2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన దానం నాగేందర్ విజయం సాధించారు. కాంగ్రెస్ తరఫున బరిలో నిలిచిన విజయారెడ్డి రెండోస్థానంలో నిలిచారు. ఎన్నికల ఫలితంపై విజయారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల అఫిడవిట్, ఫారం–26లో దానం నాగేందర్ తప్పుడు వివరాలు ఇచ్చారని, వాస్తవాలు దాచిపెట్టారని ఆయనను అనర్హుడిగా ప్రకటించి, రెండోస్థానంలో నిలిచిన తనను ఎమ్మెల్యేగా ప్రకటించాలని పేర్కొంటూ హైకోర్టును ఆశ్రయించారు. 2024 జనవరి 20న దాఖలైన ఎన్నికల పిటిషన్.. జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం ఎదుట విచారణలో ఉంది. ఇటీవల దానం నాగేందర్‌పై వేటు పడటం, ఖైరతాబాద్ ఉప ఎన్నిక జరగనుందన్న వార్తల నేపథ్యంలో..విజయారెడ్డి తాజాగా గురువారం హైకోర్టు డివిజన్ బెంచ్ ఎదుట పిటిషన్ దాఖలు చేశారు. తన ఎలక్షన్ పిటిషన్‌పై తీర్పు వెలువడే వరకు ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్లు లేదా ఉపఎన్నిక నిర్వహించనున్నట్లు నోటిఫై చేయకుండా ఈసీని అడ్డుకోవాలని కోరారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ రామకృష్ణారెడ్డిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. బీఆర్ఎస్ కేసులో సుప్రీంకోర్టు తీర్పువిజయారెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది వేదుల వెంకట రమణ వాదనలు వినిపించారు. దానం నాగేందర్ ఎన్నిక చెల్లదని తాను దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్ ఈపీ హైకోర్టు సింగిల్ జడ్జి వద్ద పెండింగ్‌లో ఉందని.. అందులో తాను విజయం సాధిస్తే ఓట్లపరంగా రెండోస్థానంలో నిలిచిన తానే ఎమ్మెల్యే అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సదరు ఈపీపై నిర్ణయం వెలువడే వరకు ఖైరతాబాద్ ఉప ఎన్నిక కోసం నోటిఫై చేయకుండా ఈసీని నిలువరించాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వర్సెస్ తెలంగాణ రాష్ట్ర సమితి అండ్‌అదర్స్ కేసులో సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రస్తుత సందర్భానికి వర్తిస్తుందన్నారు. తమ ఈపీపై తీర్పు వచ్చే వరకూ ఖైరతాబాద్ స్థానాన్ని సాధారణ ఖాళీగా ప్రకటించడానికి, ఉప ఎన్నిక నిర్వహించడానికి వీల్లేదని పేర్కొన్నారు.

## భారత్‌కు 114 రఫేల్ యుద్ధవిమానాలు..

### కొనుగోలు ప్రక్రియ వేగవంతం!




న్యూఢిల్లీ ,భారత వాయుసేనను పటిష్ఠం చేయడంలో భాగంగా 114 రఫేల్ యుద్ధవిమానాల కొనుగోలు ప్రక్రియ ముందుకు సాగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరం(2027 మార్చి) ముగిసేలోగా దీనిపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశముందని కేంద్ర రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ తెలిపారు. రఫేల్ విమానాల తయారీలో అధిక స్థాయిలో స్వదేశీకరణతో పాటు భారతీయ ఆయుధాలు, వ్యవస్థలను అనుసంధానించడంపై దృష్టి పెట్టినట్టు ఆయన వివరించారు. ఈ కొనుగోలు ప్రక్రియ 'బై అండ్ మేక్' విధానంలో సాగనుందని, ఇందులో అధిక సంఖ్యలో రఫేల్ విమానాలను భారత్‌లోనే అసెంబుల్ చేయనున్నారని రాజేశ్ తెలిపారు. ఇప్పటికే రఫేల్ మెరైన్ విమానాల్లో భారతీయ ఆయుధాల అనుసంధానానికి అంగీకారం లభించిందని ఆయన అన్నారు. 114 రఫేల్ జెట్ల కోసం ఆహ్వానించిన ప్రతిపాదనలపై(ఆర్ఎఫ్‌పీ) బిడ్లు అందాయని, ప్రస్తుతం వాటిని అధికారికంగా పరిశీలిస్తున్నామని చెప్పుకొచ్చారు. మరోవైపు.. తేజస్ ఎమ్‌కే2 అభివృద్ధి కూడా కొనసాగుతోందని రక్షణశాఖ కార్యదర్శి తెలిపారు. వచ్చే ఏడాది మధ్యలో తొలి విమాన ప్రయోగం నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నామన్నారు. ప్రొటోటైప్‌లు సిద్ధమైన తర్వాత భారత వాయుసేన వాటిని పరిశీలించి తదుపరి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ రంగ సంస్థ హెచ్‌ఏఎల్ సహా ప్రైవేట్ సంస్థలు, ఎంఎస్ఎంఈలకూ గణనీయమైన భాగస్వామ్యం ఉంటుందని వివరించారు. ఇక.. ఐదో తరం యుద్ధ విమానాల గురించి రాజేశ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుతం విదేశీ ప్రాజెక్ట్‌ను చేపట్టే ఆలోచనలేవీ లేవని స్పష్టం చేశారు. భారత్ స్వయంగా అభివృద్ధి చేస్తున్న అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్(ఏఎమ్‌సీఏ)పైనే దృష్టి ఉంటుందన్నారు. దాని కోసం ఎంపిక చేసిన సంస్థల నుంచి ఆర్ఎఫ్‌పీలను ఆహ్వానించామని, క్లిష్టమైన ప్రాజెక్ట్ కావడంతో సంస్థలు మరింత సమయం కోరాయని ఆయన తెలిపారు.

## విద్యుత్ కొరత లేకుండా చూస్తున్నాం : మంత్రి కోమటిరెడ్డి



నల్గొండ : రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం నల్గొండ పట్టణంలో గాంధీ జయంతి కార్యక్రమాలు ముగించుకుని నల్గొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో తాను సబ్‌స్టేషన్లలో లాగ్‌బుక్‌లు పరిశీలించిన విషయం వాస్తవమేనని మంత్రి తెలిపారు. అప్పట్లో కొందరు ఆపరేటర్లు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయడం లేదని స్వయంగా చెప్పారని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో సుమారు ఐదు గంటల పాటు విద్యుత్, కరువు పరిస్థితులపై చర్చించినట్లు తెలిపారు. తెలంగాణతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వర్షాభావ పరిస్థితుల కారణంగా కరువు పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. అయినప్పటికీ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఇతర రాష్ట్రాల నుంచి 19 వేల మెగావాట్లకు పైగా విద్యుత్‌ను కొనుగోలు చేసి సరఫరా చేస్తున్నామని తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. సింగరేణి బొగ్గు లింకేజీ సమస్యలు, నైనీ బ్లాక్‌కు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి బొగ్గు సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి ద్వారా నియోజకవర్గానికి ప్రత్యేకంగా 5 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. కరువు పరిస్థితులను చూసి ప్రతిపక్షాలు సంతోషిస్తున్నాయని విమర్శించిన ఆయన.. తమ ప్రభుత్వం రైతులు, ప్రజలను ఆదుకునేందుకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## గాంధీ బాటలో వికసిత భారత్..

**బాపూజీ ఆశయాలపై మోదీ కీలక సందేశం**

**గాంధీజీకి ప్రధాని మోదీ నివాళులు**

**బాపూజీ ఆశయాలు మెరుగైన సమాజ నిర్మాణానికి దిక్సూచి అని వ్యాఖ్యగాంధీ సిద్ధాంతాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్న మోదీ**

**గాంధీ జయంతి రోజున ఖాదీ ఉత్పత్తులు కొనాలని పిలుపు**

**లాల్ బహదూర్ శాస్త్రికీ నివాళులర్పించిన మోదీ**

న్యూఢిల్లీ,జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలు ఎప్పటికీ మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సత్యం, అహింస, నిరాడంబరత, స్వదేశీ భావనలతో కూడిన బాపూజీ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన బాటలో నడుస్తూ మెరుగైన సమాజంతో పాటు వికసిత భారత్ నిర్మాణం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం మహాత్ముడికి నివాళులర్పించిన మోదీ.. ఆయన సందేశాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా 'ఎక్స్' వేదికగా స్పందించిన ప్రధాని.. బాపూజీ శాశ్వత సందేశం మెరుగైన సమాజం, వికసిత భారత్ నిర్మాణానికి నిరంతరం దిశానిర్దేశం చేయాలని ఆకాంక్షించారు. గాంధీజీ జీవితం సత్యం, అహింస, కరుణ, సేవలకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి కాలంలోనూ మానవాళికి ఆయన జీవితం మార్గం చూపుతుందని అన్నారు. వీడియో సందేశంలోనూ గాంధీజీ గొప్పతనాన్ని మోదీ వివరించారు. అక్టోబరు 2 ప్రాధాన్యం దేశంలోని ప్రతి చిన్నారికీ తెలుసని అన్నారు. అధికారానికి దూరంగా ఉన్నప్పటికీ కోట్లాది మంది ప్రజల హృదయాల్లో గాంధీజీ ఇప్పటికీ నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన సిద్ధాంతాల ప్రభావం మానవాళిపై ఉన్నంతకాలం ఆ ఆశయాలు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని తెలిపారు.గాంధీజీ స్వదేశీ భావనకు ఎంతో ప్రాధాన్యమిచ్చారని, ఖాదీ దానికి ప్రధాన చిహ్నమని ప్రధాని గుర్తుచేశారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. స్వదేశీ వస్తువులను గర్వంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. లాల్ బహదూర్ శాస్త్రికీ నివాళులు..: దేశ రెండో ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన్ను కూడా ప్రధాని మోదీ స్మరించుకున్నారు. ఆయన నిరాడంబరత, దేశం పట్ల అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని విజయ్‌ఘాట్ వద్ద శాస్త్రి సమాధికి నివాళులర్పించారు. 'జై జవాన్.. జై కిసాన్' నినాదంతో సైనికులు, రైతుల్లో కొత్త స్ఫూర్తి నింపిన గొప్ప నాయకుడని కొనియాడారు. బయటకు ఎంతో నిరాడంబరంగా కనిపించినా.. సంకల్పంలో మాత్రం లాల్ బహదూర్ శాస్త్రి రాతిలా దృఢంగా ఉండేవారని మోదీ గుర్తుచేశారు. రైతులు, సైనికుల సహకారంతో దేశం విజయాలు సాధించేందుకు శాస్త్రి చూపిన మార్గం చిరస్మరణీయమని అన్నారు.



# సంపాదకీయం

శనివారం, అక్టోబర్ 03, 2026

## కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్...

అమెరికా వెళ్లాలి.. డాలర్ డ్రీమ్స్ నెరవేర్చుకోవాలి' అని భారత్‌లోని సగటు యువతలో చాలామంది ఆశపడుతూ ఉంటారు. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్ అక్కడి విదేశీ విద్యార్థులు, యువత ఆశలపై నీళ్లు చల్లడం ప్రారంభించారు.ఒకప్పుడు ఇంజినీరింగ్ పూర్తయిందంటే అమెరికాలో ఓ.. ఆ తర్వాత అక్కడే ఉద్యోగం. ఇదే లక్ష్యంగా వేలాది మంది విద్యార్థులు భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి క్రమంగా మారుతోంది. అమెరికా వీసా నిబంధనల్లో మార్పులు, అక్కడి ఉద్యోగ మార్కెట్‌లో అనిశ్చితి, విదేశీ విద్యపై పెరుగుతున్న ఖర్చులు.. ఇవన్నీ విద్యార్థులను మరోసారి ఆలోచించేలా చేస్తున్నాయి.ఇంజినీరింగ్ విద్యార్థుల్లో కొంతకాలంగా కనిపిస్తున్న కొత్త ట్రెండ్ ఇదే. గతంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌ను ఒక ఆప్షన్‌గా మాత్రమే చూసిన విద్యార్థులు.. ఇప్పుడు దానినే మొదటి ప్రాధాన్యతగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది.అమెరికాలో ఓ కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి వెళ్లడం కంటే.. స్వదేశంలోనే ఉద్యోగం సంపాదించి రెండుమూడేళ్లు అనుభవం పొందితే ఎలా ఉంటుందనే ఆలోచన పెరుగుతోంది. ముఖ్యంగా కుటుంబంపై భారీ ఆర్థిక భారం పడకుండా ఉండటం, ఉద్యోగ భద్రత ఉ ండటం విద్యార్థులను క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ వైపు మళ్లిస్తోంది.ఈ మార్పు విద్యార్థుల ఆలోచనల్లోనే కాదు.. ఇంజినీరింగ్ కాలేజీల్లోనూ కనిపిస్తోంది. గతంలో చివరి ఏడాదిలో ప్లేస్‌మెంట్ కోసం సిద్ధమయ్యే విద్యార్థులు.. ఇప్పుడు రెండో సంవత్సరం నుంచే కోడింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్‌పై దృష్టి పెడుతున్నారు.క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లకు ముందుగానే రిజిస్టర్ చేసుకుంటున్నారు. విదేశీ విద్యకు వెళ్లే ముందు ఉ ద్యోగం దొరికితే.. ఆ తర్వాత పరిస్థితులను బట్టి తదుపరి నిర్ణయం తీసుకోవచ్చని భావిస్తున్నారు.కానీ ఇక్కడా సవాళ్లు తప్పడం లేదు!విద్యార్థులు క్యాంపస్ ఉద్యోగాల వైపు మొగ్గుచూపుతున్నప్పటికీ.. రిక్రూట్‌మెంట్ మార్కెట్ మాత్రం అంత ఆశాజనకంగా కనిపించడం లేదు. గత మూడేళ్లలో అనేక కాలేజీల్లో క్యాంపస్‌కు వచ్చే కంపెనీల సంఖ్య తగ్గినట్లు విద్యాసంస్థలు చెబుతున్నాయి.ఒకప్పుడు కొన్ని కాలేజీలకు 50 నుంచి 80 వరకు కంపెనీలు వచ్చేవని, ప్రస్తుతం కొన్ని చోట్ల ఆ సంఖ్య 20 నుంచి 30కి పడిపోయిందని చెబుతున్నారు. దీంతో ఉద్యోగం కావాలనే డిమాండ్ పెరుగుతున్న సమయంలో.. ఉద్యోగ అవకాశాల సంఖ్య మాత్రం తగ్గడం విద్యార్థులకు మరో సవాలుగా మారుతోంది.క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మరో సమస్య కూడా విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోంది. కొన్ని కంపెనీలు విద్యార్థులను ఎంపిక చేసి ఆఫర్ లెటర్లు ఇచ్చినప్పటికీ.. వెంటనే ఉద్యోగంలోకి తీసుకోకుండా నెలల తరబడి జాయినింగ్‌ను వాయిదా వేస్తున్న ఘటనలు కనిపిస్తున్నాయి.దీంతో ఉద్యోగం వచ్చిందనే సంతోషం ఉన్నా.. వాస్తవంగా ఎప్పుడు పని ప్రారంభిస్తామనే అనిశ్చితి విద్యార్థులను వెంటాడుతోంది. కొన్ని ప్రముఖ విద్యాసంస్థల్లోనూ ఇలాంటి ఆలస్యాలపై కంపెనీలకు సంబంధించి చర్యలు తీసుకున్న సందర్భాలు ఉండటం ఈ సమస్య తీవ్రతను తెలియజేస్తోంది.అయితే విద్యార్థులు పూర్తిగా అమెరికా కలను వదులుకున్నారని చెప్పలేం. విదేశాల్లో చదువుకోవాలనే ఆసక్తి ఇంకా ఉంది. కానీ 'ముందు ఉద్యోగం.. తర్వాత విదేశీ ప్రయాణం' అనే వ్యూహం మాత్రం బలపడుతోంది.ఇండియాలో రెండుమూడేళ్లు పనిచేసి అనుభవం సంపాదించిన తర్వాత అమెరికా లేదా ఇతర దేశాలకు వెళ్లాలని కొందరు విద్యార్థులు భావిస్తున్నారు. ప్రారంభంలో జీతం తక్కువగా ఉన్నా.. చేతిలో ఉద్యోగం, అనుభవం ఉండటం వల్ల భవిష్యత్ నిర్ణయాలు తీసుకోవడం సులభమవుతుందని వారు భావిస్తున్నారు.ఒకప్పుడు విదేశీ విద్య అంటే అధిక జీతం, అమెరికా ఉద్యోగం, సెటిల్‌మెంట్ అనే కల కనిపించేది. ఇప్పుడు విద్యార్థులు రిస్క్, ఖర్చు, వీసా, ఉద్యోగ భద్రత వంటి అంశాలను కూడా లెక్కలోకి తీసుకుంటున్నారు.అందుకే అమెరికా వెళ్లడమే కెరీర్ విజయానికి ఏకైక మార్గం కాదనే భావన బలపడుతోంది. స్వదేశంలోనే మొదటి ఉద్యోగం సంపాదించి.. నైపుణ్యాలు పెంచుకుని.. అనుభవంతో తర్వాత విదేశీ అవకాశాలను పరిశీలించడం కొత్త కెరీర్ వ్యూహంగా మారుతున్నట్లు కనిపిస్తోంది. హెచ్-1బీ వీసా చార్జీలు అనూహ్యంగా పెంచడమే కాక, విద్యార్థి వీసాలపై వచ్చే వారిపై కఠిన నిబంధనలు విధించారు. దీంతో అక్కడ ఉంటున్న ఇండియన్స్ సహా ఇతర దేశస్థులకు ఉద్యోగ అవకాశాలు తగ్గడమే కాక, ఆ దేశానికి వచ్చే విదేశీ విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది. హెచ్-1బీ వీసా కింద నియామకాలు తగ్గించి స్థానికులనే నియమించుకోవడం మెల్లిగా ప్రారంభించాయి. డాలర్ల సంపాదన లక్ష్యానికి ట్రంప్ దెబ్బకొట్టడంతో అమెరికాకు వెళ్లే భారత విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. పోనీ ఎలాగోలా వెళ్దామని దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామంది విద్యార్థుల వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయి. వీసాల తిరస్కరణ డాటాను పరిశీలిస్తే.. ప్రాంతాల వారీగా వాటిలో అసమానతలు పెరుగుతున్నాయన్న విషయం వెల్లడవుతున్నది. దీనివల్ల అమెరికాలో విద్యావకాశాలు యోగ్యత, ప్రతిభ కంటే భౌగోళిక పరిస్థితుల వల్లే ఎక్కువగా ప్రభావితమవుతున్నాయా? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.అమెరికా విద్యావకాశాల విషయంలో ప్రాంతీయఅంతరం పెరుగుతున్నదని ఒక నివేదిక వెల్లడించింది. భారత దేశం సహా పాకిస్థాన్, నేపాల్, ఫిలిప్పీన్స్, కెన్యా, బ్రెజిల్, మెక్సికో, వియత్నాం, అర్జెంటీనా లాంటి గ్లోబల్ సౌత్ దేశాల నుంచి వచ్చే విద్యార్థి వీసా దరఖాస్తుదారులు, యూరప్, ఉత్తర అమెరికా నుంచి వచ్చే వారితో పోలిస్తే అధిక తిరస్కరణను ఎదుర్కొంటున్నారు.భారత స్టూడెంట్ల వీసా తిరస్కరణ ఇలా2023- 36%, 2024-53%, 2025-61% 2025 ఫిబ్రవరి నాటికి అమెరికాలో 3,78,787 మంది మన విద్యార్థులు ఉండగా, 2026 ఫిబ్రవరి నాటికి ఆ సంఖ్య 3,52,644కు తగ్గిపోయింది.మొత్తంగా చూస్తే.. అమెరికా కలకు పూర్తిగా తెరపడకపోయినా, ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రాధాన్యతలు మాత్రం మారుతున్నాయి.

- ఎడిటర్

# గ్రేటర్ ఎన్నికలపై ఆచితూచి అడుగులు




హైదరాబాద్, అక్టోబరు 2, (న్యూస్ పల్స్)ఖైరతాబాద్ శాసనసభ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైంది. సుప్రీంకోర్టు తీర్పుతో ఖైరతాబాద్ ఉపఎన్నికల కౌంట్‌డౌన్ ప్రారంభం కాగా, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆరు నెలల వ్యవధిలోనే ఇక్కడ ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంది. అయితే ఖైరతాబాద్‌తో పాటు విస్తృతమైన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వ్యాప్తంగా స్థానిక సమరానికి ఎందుకు ముహూర్తం ఖరారు కావడం లేదనేది ఇప్పుడు హైదరాబాద్ రాజకీయాల్లో ఆసక్తికరమైన చర్చగా మారింది. జీహెచ్‌ఎంసీ పాలకమండలి పదవీకాలం ఫిబ్రవరిలోనే ముగిసినప్పటికీ, ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల వైపు వేగంగా అడుగులు వేయకపోవడం వెనుక పలు రాజకీయ, పరిపాలనాత్మక కారణాలు ఉన్నాయి.గ్రేటర్ పాలనను మరింత వేగవంతం చేసేందుకు జీహెచ్‌ఎంసీని మూడు మున్సిపల్ కార్పొరేషన్లు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరిగా విభజించారు. ఈ విభజన తదుపరి పునర్విభజన , వార్డుల సంఖ్య పెంపు, బీసీ రిజర్వేషన్లపై కోర్టుల్లో నడుస్తున్న వివాదాలు ప్రభుత్వం ముందుకు రాకుండా అడ్డంకిగా మారాయి. ఖైరతాబాద్ ఉపఎన్నిక ఎలాగూ తప్పదు కాబట్టి, అదే ఊపులో గ్రేటర్ ఎన్నికలను కూడా నిర్వహించి ముగించేస్తే ఒక పని అయిపోతుందనే ప్రతిపాదన ఉన్నప్పటికీ, కాంగ్రెస్ నాయకత్వం మాత్రం అత్యంత జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. నిజానికి గ్రేటర్ పరిధిలో ఇప్పటివరకు జరిగిన రెండు అసెంబ్లీ ఉపఎన్నికల్లోనూ కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. ఈ వరుస విజయాలు అధికార పార్టీకి మంచి మైలేజ్ ఇచ్చాయనడంలో సందేహం లేదు. అయినప్పటికీ గ్రేటర్ కార్పొరేషన్ స్థానిక పోరు విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఎందుకు సందేహిస్తోంది? మొదటిది, అసెంబ్లీ లేదా పార్లమెంట్ ఉపఎన్నికల సరళి వేరు, మున్సిపల్ వార్డు స్థాయి ఎన్నికల సరళి వేరు. కార్పొరేటర్ల స్థాయి పోరులో స్థానిక సమస్యలు, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, మూసీ పునరుజ్జీవన పథకం వల్ల ప్రభావితమైన నిర్వాసితుల అసంతృప్తి నేరుగా ఓటింగ్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కొన్ని ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలు గ్రేటర్ పరిధిలోని మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాల్లో కొంత కలకలం రేపాయి. ఈ పరిస్థితుల్లో ముందస్తుగా గ్రేటర్ ఎన్నికలకు వెళ్తే అది ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలకు కలిసివస్తుందేమోననే భయం కాంగ్రెస్ స్థానిక నేతల్లో ఉందనే ప్రచారం ఉంది.రెండవది, కాంగ్రెస్‌కు హైదరాబాద్ నగర పరిధిలో ఉన్న బలమైన కేడర్ కొరత. గతంలో ఎంఐఎమ్, బీఆర్ఎస్‌లకు గ్రేటర్‌లో పక్కా యంత్రాంగం ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీల నుంచి కొంతమంది విలీనమైనప్పటికీ, వార్డు స్థాయిలో 300 వార్డుల పరిధిలో సరైన అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవడం కాంగ్రెస్‌కు ఐక్యతాపరంగా పెద్ద సవాలుగా మారనుంది. పార్టీ అంతర్గత విభేదాలు బయటపడితే గ్రేటర్ గెలుపుపై ప్రభావం పడుతుందనే యోచనలో నాయకత్వం ఉ ంది. ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితం కాంగ్రెస్‌కు లిట్మస్ టెస్ట్‌గా మారబోతోంది. ఒకవేళ ఖైరతాబాద్‌లో దానం నాగేందర్ , కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో విజయం సాధిస్తే, ఆ పొలిటికల్ వేవ్‌ను వాడుకుని తక్షణమే గ్రేటర్ కార్పొరేషన్ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. అప్పటివరకు న్యాయస్థానాల్లో ఉన్న లీగల్ అడ్డంకులను క్లియర్ చేసి, వార్డుల రిజర్వేషన్లను ఖరారు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.రాబోయే 3 నుంచి 4 నెలల్లో ఖైరతాబాద్ ఉ పఎన్నికతో పాటు గ్రేటర్ సమరంపై రేవంత్ రెడ్డి సర్కార్ ఒక స్పష్టమైన నిర్ణయానికి రాక తప్పదు.

# గులాబీ కోటలను బద్దలు కొడతారా..

కరీంనగర్, అక్టోబరు 2, (న్యూస్ పల్స్)బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాజకీయ కంచుకోటగా భావించే సిరిసిల్ల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన అధికారిక అభివృద్ధి కార్యక్రమాలు, రాజకీయ బహిరంగ సభ మార్పు సంకేతాలు ఇచ్చింది. అధికారంలో ఉన్న పార్టీ నిర్వహించే ఏ సభకైనా యంత్రాంగం, నిధుల అండతో జనాన్ని సమీకరించడం సహజమే అయినప్పటికీ.. సిరిసిల్ల సభకు తరలివచ్చిన జనసందోహంలో ఒక ఆర్గానిక్ ఉత్సాహం కొట్టొచ్చినట్లు కనిపించింది. బలవంతపు తరలింపులకు, స్వచ్ఛందంగా తరలివచ్చే ప్రజా స్పందనకు మధ్య ఉండే విభజన రేఖ ఈ సభలో స్పష్టంగా రుజువైంది. కేటీఆర్‌కు ఎదురేలేదని భావించిన స్వంత గడ్డపైనే ఇంతటి భారీ స్థాయిలో కాంగ్రెస్ బలప్రదర్శన విజయవంతం కావడం గులాబీ శిబిరాన్ని ఆత్మరక్షణలోకి నెట్టింది.తెలంగాణ ఉద్యమ కాలం నుంచి సుదీర్ఘంగా ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న కేటీఆర్‌పై స్థానికంగా యాంటీ-ఇన్‌కంబెన్సీ నెమ్మదిగా బలపడుతోందన్న సంకేతాలు చాలాకాలంగా వినిపిస్తున్నాయి. ఉద్యమ సెంటిమెంట్ పూర్తిగా కనుమరుగైపోవడంతో.. ప్రజలు ఇకపై కేవలం భావోద్వేగాల ఆధారంగా కాకుండా, క్షేత్రస్థాయి పాలన, నేత అందుబాటులో ఉండే తీరు, చేనేత-రైతు సంక్షేమ హామీల అమలు ఆధారంగానే తమ రాజకీయ తీర్పులను నిర్ణయించే వాస్తవికతలోకి వచ్చారు. గత పదేళ్లలో ఐటీ హబ్‌లు, హైటెక్ మౌలిక వసతుల పేరిట జరిగిన ప్రచారం క్షేత్రస్థాయి సామాన్యుల జీవితాలను ఎంతవరకు మార్చిందనే ప్రశ్నలు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గల్ఫ్ బాధితుల సమస్యలు, నేతన్నల ఆత్మహత్యల నివారణలో గత ప్రభుత్వ వైఫల్యాలు ఇప్పటికీ పచ్చిగానే ఉండటం స్థానిక అసంతృప్తికి ఆజ్యం పోస్తోంది.ఈ ప్రజా వ్యతిరేకత కేవలం అసెంబ్లీ సభతోనే మొదలుకాలేదు. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లోనే దీనికి స్పష్టమైన సంకేతాలు కనిపించాయి. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న సిరిసిల్ల అసెంబ్లీ సెగ్మెంట్‌లో బీజేపీ ఎంపీ బండి సంజయ్‌కు భారీ మెజారిటీ లభించడం కేటీఆర్ రాజకీయ ఆధిపత్యానికి పడిన మొదటి గట్టి ఎదురుదెబ్బ. బండి సంజయ్‌కు 73 వేల ఓట్లు వస్తే , బీఆర్ఎస్ అభ్యర్థికి 65వేల ఓట్లు మాత్రమే వచ్చాయి. కేటీఆర్ తన సొంత ఇలాకాలోనే ఆధిక్యాన్ని కాపాడుకోలేకపోయారన్న నిజం.. ఓటర్ల మైండ్‌సెట్ మారిపోయిందనడానికి తిరుగులేని ఆధారంగా నిలిచింది. ఒకప్పుడు బీఆర్ఎస్‌కు ఏకపక్ష మద్దతు ఇచ్చిన ఓటర్లు క్రమంగా బీజేపీ వైపు మొగ్గు చూపడం ప్రారంభించగా.. ఇప్పుడు ఆ రాజకీయ శూన్యంలోకి కాంగ్రెస్ వేగంగా చొచ్చుకువెళ్లేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేస్తున్న ఎత్తుగడలు సిరిసిల్ల రాజకీయాలను మునుపటి కేటీఆర్ వర్సెస్ ఇతరులు స్థాయి నుంచి మార్చి, కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ ప్రధాన పోరుగా తీర్చిదిద్దే దిశగా సాగుతున్నాయి. గత లోక్ సభ ఎన్నికల ఫలితాలతో రెండో స్థానానికి వెళ్లిన బీఆర్ఎస్‌ను పూర్తిగా మూడో స్థానానికి పరిమితం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని, సంక్షేమ పథకాలను రేవంత్ సిరిసిల్లాపై కేంద్రీకరిస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు, స్థానిక వర్గాలకు భరోసా ఇస్తూ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలమైన సంస్థాగత పునాదులను ఏర్పాటు చేస్తోంది. ఈ సభ ద్వారా రేవంత్ రెడ్డి వేసిన తొలి అడుగు భవిష్యత్తులో మరింత దూకుడుగా మారనుందని, కేటీఆర్‌ను ఆయన సొంత గడ్డపైనే రాజకీయంగా కట్టడి చేసేందుకు కాంగ్రెస్ దీర్ఘకాలిక వ్యూహంతో ముందుకు వెళ్తోందని స్పష్టమవుతోంది.

# వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను హతమార్చిన భార్య

భూపాలపల్లి,భూపాలపల్లి జిల్లాలో దారుణం జరిగింది. ఒక భార్య తన ప్రియుడితో కలిసి పురుగుల మందు కలిపిన మద్యం భర్తకు తాగించి ఆత్మహత్యగా చిత్రీకరిచింది. మృతుడి తల్లి ఫిర్యాదుతో హత్య ఉదంతం బయటపడిందిగణపురం మండలం బుద్దారం గ్రామానికి చెందిన సుమలత అనే మహిళను గొల్లపల్లికి చెందిన పెండల సంపత్(32) పదేళ్ల క్రితం వివాహం చేసుకుని, ఇద్దరు పిల్లలతో అత్తగారింట్లోనే ఉంటూ ప్లంబర్ పనులు చేస్తున్నాడు. బుద్దారం గ్రామంలో ఉండే ఉమ్మల శ్రీకాంత్ అనే వ్యక్తితో సుమలత వివాహేతర సంబంధం పెట్టుకుని, అడ్డుగా ఉన్న భర్తను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకుంది. తమకు సహకరిస్తే రూ.లక్ష ఇస్తామని చెప్పి తరుణ్ అనే వ్యక్తి సహకారంతో, ఈ నెల 17వ తేదీన సంపత్ను మద్యం తాగేందుకు శ్రీకాంత్, తరుణ్ పిలిచారు.ఊరిలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో పురుగుల మందు కలిపిన మద్యం తాగించి, సంపత్ మరణించాక మృతదేహాన్ని బైక్పై ఇంటికి తీసుకెళ్లారు. మృతదేహం చుట్టూ పురుగుల మందు చల్లి, తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని సుమలత అందరిని నమ్మించింది.పోలీసులు సైతం ఆత్మహత్యగా కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం పూర్తి చేసారు. అయితే తన కొడుకుది ముమ్మాటికీ హత్యేనని సంపత్ తల్లి ఫిర్యాదు చేసింది. దాంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దీంతో శ్రీకాంత్, సుమలత భయపడి పెద్దల సమక్షంలో పోలీసుల ఎదుట లొంగిపోయారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి, రిమాండ్కు తరలించారు.

# మహబూబాబాద్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎస్పీ డా. శబరీష్,**

మహబూబాబాద్, అక్టోబర్ 2:జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా. శబరీష్, పి., ఐ.పి.ఎస్. ముఖ్య అతిథిగా విచ్చేసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ అందించిన సేవలను, అహింస, సత్యం, శాంతి వంటి ఆయన అమూల్యమైన సిద్ధాంతాలను స్మరించుకున్నారు. గాంధీజీ ఆశయాలు నేటి ఆధునిక పోలీసు వ్యవస్థకు ఎంతో మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది గాంధీజీ జీవితం నుండి స్ఫూర్తి పొంది, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిబద్ధతతో, పారదర్శకతతో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, మత సామరస్యం మరియు ప్రజా రక్షణ కోసం పోలీసులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎస్పీ సూచించారు. ప్రతి పౌరుడి హక్కులను గౌరవిస్తూ, సామాజిక న్యాయం మరియు సమానత్వం అనే గాంధీయ సూత్రాలకు అనుగుణంగా ప్రజలతో మమేకం కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి, ఆర్.ఐలు భాస్కర్, నాగేశ్వర్రావు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతియుత పోరాటాల ద్వారా సామాజిక మార్పు సాధించడమే గాంధీజీ ఆశయం:బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

మహాత్మాగాంధీ అనుసరించిన ప్రజాస్వామిక శాంతియుత పోరాట కార్యాచరణ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తనకు స్ఫూర్తిగా నిలిచిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. ప్రజాస్వామిక హక్కుల సాధనకోసం గాంధీజీ అనుసరించిన సత్యాగ్రహ పంథా నేటి యువతరానికీ ఆచరణీయమన్నారు. గాంధీ జయంతి సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం వారి త్యాగనిరతని స్మరించుకుంటూ ఆ



మహనీయునికి ఘన నివాళులు అర్పించారు.న్యాయమైన ప్రజల ఆకాంక్షల కోసం, నిరంకుశ ప్రభుత్వాల మీద పోరాడే నాయకత్వం, విశాల దృక్పథంతో తమ పోరాట కార్యాచరణను రూపొందించుకోవాలనే తాత్వికతను గాంధీజీ జీవితం నుంచి నేర్చుకోవాల్సి ఉన్నదని కేసీఆర్ అన్నారు. పీడితులందరినీ సమన్వయం చేసుకుంటూ, భావజాల వ్యాప్తిని చేస్తూ, శాంతియుత పోరాటంలో భిన్న వర్గాలను ఐక్యసంఘటన శక్తిగా తీర్చిదిద్దుకోవాలనే గాంధీజీ ఆశయాలను ప్రతీ ఒక్కరు అనుసరించాలన్నారు. తెలంగాణ సాధన కోసం తాను ఒంటరిగా ముందడుగు వేసిన నాటినుంచి నేటి వరకు ఎన్ని కష్టాలొచ్చినా తాను స్థిత ప్రజ్ఞతతో అనుసరిస్తున్న కార్యాచరణలో గాంధీజీ స్ఫూర్తి ఇమిడి ఉన్నదని కేసీఆర్ స్పష్టం చేశారు. విద్వేష పూరిత ప్రసంగాలను, కక్షపూరిత వైఖరులను విడనాడి, ప్రజల నడుమ శాంతి సౌభ్రాతృత్వం పరిఢవిల్లేలా పాలనను కొనసాగించడం ద్వారా మాత్రమే జాతిపిత మహాత్మాగాంధీకి మనం నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని కేసీఆర్ పునరుద్ఘాటించారు.

# డబ్బుల పంపిణీ ఆరోపణలపై రెండు పాఠశాలల్లో ఎస్.ఎం.సి. ఎన్నికలు రద్దు.

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

కడప,అక్టోబర్ 2 ,కలసపాడు మండలంలోని తెల్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొండపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహించాల్సిన పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్.ఎం.సి.) ఎన్నికలను వైఎస్సార్ కడప జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డా. శ్రీధర్ చెరుకూరి రద్దు చేశారు.ఎస్.ఎం.సి. ఎన్నికల నిర్వహణకు సంబంధించి డబ్బుల పంపిణీ జరిగినట్లు వచ్చిన ఆరోపణలను పరిగణనలోకి తీసుకుని ఈ రెండు పాఠశాలల్లో జరగాల్సిన ఎన్నికలను రద్దు చేస్తూ కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు.ఎస్.ఎం.సి. ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ఎటువంటి ప్రలోభాలకు తావులేకుండా నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో డబ్బుల పంపిణీ, ప్రలోభాలు లేదా ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరిగినట్లు గుర్తించినా, లేదా ఫిర్యాదు అందినా, విచారణ చేపట్టి సంబంధిత ఎన్నికలను రద్దు చేసి, బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎస్.ఎం.సి. ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఎన్నికల నిర్వహణ అధికారులు, తల్లిదండ్రులు, అభ్యర్థులు సహకరించాలని కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి కోరారు.

# గాంధీ ఆకాంక్షలనుగుణంగా ప్రధాని మోదీ ఆధ్వర్యంలో స్వచ్ఛా భారత్ కార్యక్రమాలు

సికింద్రాబాద్.స్వతంత్ర భారత్ మాత్రమే కాదు స్వచ్ఛ భారత్ కావాలనే మహాత్మా గాంధీ ఆకాంక్షలనుగుణంగా ప్రధాని మోదీ ఆధ్వర్యంలో స్వచ్ఛా భారత్ కార్యక్రమాలు సాగుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు.మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని సికింద్రాబాద్ చిలకల గూడలో అంగన్ మిలన్ కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ బీజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం బీజేపీ నేతలతో కలిసి చీపురు పట్టి రోడ్లు ఊడ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేహాన్ని, ఇంటిని, గల్లిని శుభ్రంగా ఉ ంచుకోవడం ద్వారా గ్రామాలను, నగరాలను దేశాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో అనేక దేశాలు స్వచ్ఛతకు, శుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు.

## పేదలకు వరంగా కల్యాణలక్ష్మి..కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



మహబూబ్ నగర్ :తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన కల్యాణలక్ష్మి )పేద ఆడబిడ్డల పెండ్లికి అండగా నిలిచిందని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. కల్యాణలక్ష్మి పథకం ప్రవేశపెట్టి 12 సంవత్సరాల్లో లక్షలాధి కుటుంబాలకు ప్రయోజనం చేకూరిందన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలో కేసీఆర్ చిత్రపటానికి మహిళలతో కలిసి మాజీ ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాల్లో కల్యాణ లక్ష్మికి ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. ఈ పథకం మేనమామ లాగా అండగా నిలిచిందన్నారు. ఆడబిడ్డల పెండ్లి కోసం ఇబ్బంది పడుతున్న లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇచ్చిందన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలోనే పదివేల కుటుంబాలు లబ్ధి పొందాయని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజల తరుపున కేసీఆర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కల్యాణ లక్ష్మి పథకంతో పాటు తులం బంగారం అదనంగా ఇస్తామని మోసం చేసిందని ఆరోపించారు.

## మచ్చర్‌తో మోదీ వీడియో కాల్.. హనుమాన్ చాలీసా స్మరించినట్లు చెప్పిన పైలట్..



న్యూఢిల్లీ: ఫ్లైదుబాయ్ విమానాన్ని హైజాక్ కుట్ర నుంచి తప్పించి, సుమారు 170 ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన కెప్టెన్ స్మిత్ మచ్చర్‌తో ఇవాళ ప్రధాని మోదీ వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. దుబాయ్ నుంచి టెల్ అవివ్ విమానం ప్రయాణిస్తున్న సమయంలో .. కాక్‌పిట్‌లో పైలట్ మచ్చర్‌పై కోపైలట్ అటాక్ చేసిన విసయం తెలిసిందే. అయితే ఆ సమయంలో ధైర్యం కోసం తన మనసులో హనుమాన్ చాలీసా వల్లించినట్లు కెప్టెన్ మచ్చర్ తెలిపారు. 11 ఏళ్లుగా పైలట్‌గా ఉన్నానని, దాడి జరిగిన తర్వాత కింద పడిపోయానని, అక్కడ ఏం జరుగుతుందో తనకు తెలుసు అని, కానీ రియాక్ట్ అయ్యేందుకు కొన్ని సెకన్ల సమయం మాత్రమే ఉందని, ఆ సమయంలో నిరంతరంగా హనుమాన్ చాలీసాను స్మరించానని, కాక్‌పిట్ డోర్‌ను ఓపెన్ చేసేందుకు శక్తిని కూడగట్టుకున్నానని, ఆ తర్వాత ప్రయాణికులు వచ్చినట్లు మోదీతో కెప్టెన్ మచ్చర్ పేర్కొన్నారు. సౌదీ అరేబియాలోకి తబుక్ విమానాశ్రయంలో ఫ్లైదుబాయ్ ఫ్లయిట్‌ను అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అక్కడ మచ్చర్‌కు ప్రథమ చికిత్స చేశారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం అతన్ని అబూ దాబికి తరలించారు. ఆస్పత్రిలో కోలుకుంటున్న మచ్చర్‌తో మోదీ మాట్లాడారు. ఆ వీడియో ఫుటేజ్‌ను పీఎంవో రిలీజ్ చేసింది. గుజరాతీ భాషలో స్మిత్‌తో మోదీ మాట్లాడారు. సోమనాథ్, కాశీ క్షేత్రాల్లో త్వరగా కోలుకోవాలని పూజలు చేసినట్లు చెప్పారు. అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించినట్లు పైలట్‌ను ప్రధాని మెచ్చుకున్నారు. భారతీయలు ప్రాణాలు తీయరని, భారతీయులు ప్రాణాలు కాపాడుతారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. కోపైలట్ దాడి చేసిన తర్వాత తాను కేవలం ప్రయాణికుల ప్రాణాల గురించి మాత్రమే ఆలోచన చేసినట్లు స్మిత్ తెలిపాడు. హనుమాన్ చాలీసా ప్రతి రోజు చదువుతుంటానని చెప్పాడు. పేరెంట్స్‌తో మాట్లాడినట్లు మచ్చర్‌తో ప్రధాని మోదీ తెలిపారు. ప్రపంచం నీతో మాట్లాడేందుకు ఆసక్తిగా ఉందని, వెల్కమ్ చెప్పేందుకు ఇండియా ఎదురుచూస్తోందని ప్రధాని అన్నారు.

## బంజారాహిల్స్‌లో అర్ధరాత్రి కారు బీభత్సం.. 20 ఏళ్ల యువకుడికి స్వల్ప గాయాలు

హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నంబర్-1లో అర్ధరాత్రి కారు బీభత్సం సృష్టించింది. అతివేగంగా దూసుకొచ్చిన మహీంద్రా స్కార్పియో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ప్రమాదంలో కారు నడుపుతున్న 20 ఏళ్ల యువకుడు రూవ్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. వేగంగా వచ్చిన స్కార్పియో ఒక్కసారిగా అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో భారీ శబ్దం వినిపించింది. దీంతో స్థానికులు అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పంజాగుట్ట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గురైన వాహనాన్ని పరిశీలించారు. వాహనాన్ని 20 ఏళ్ల రూవ్ నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. అతను మద్యం మత్తులో వాహనం నడిపి ఉంటాడని అనుమానిస్తున్నారు. ప్రమాద సమయంలో కారులో మరెవరైనా ఉన్నారా? వాహనం ఏ వేగంతో ప్రయాణిస్తోంది? అనే వివరాలపై ఆరా తీస్తున్నారు. ప్రమాదంలో ఎవరికీ తీవ్ర గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఘటనకు దారితీసిన కారణాలపై పంజాగుట్ట పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.




## కాంగ్రెస్ పార్టీకి 55 సీట్లు ఇస్తామన్న సమాజ్‌వాదీ పార్టీ..

### 150 కావాలంటున్న కాంగ్రెస్

న్యూఢిల్లీ ,ఉత్తర ప్రదేశ్ ఎన్నికలకు మరో ఆరు నెలల గడువే ఉంది. ఈ లోపే పొత్తులు కుదుర్చుకోవాలనే ఆలోచనలో పార్టీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ ప్రతిపక్షంలో ఉన్న సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ)-కాంగ్రెస్ మధ్య సీట్ల పంపకంపై చర్చలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి 53-55 సీట్లు ఇస్తామని ఎస్పీ ప్రతిపాదించింది. అయితే, తమకు 150 సీట్లు కావాల్సిందే అని కాంగ్రెస్ పట్టుబడుతోంది. దీంతో ఇంకా రెండు పార్టీల మధ్య సీట్ల పంచాయితీ కొనసాగుతోంది. ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్‌లో బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్‌డీయే అధికారంలో ఉంది. బీజేపీకే సొంత మెజారిటీ కూడా ఉంది. వరుసగా రెండుసార్లు విజయం సాధించిన బీజేపీ ఇంకా బలంగానే ఉంది. ఈ నేపథ్యంలో బీజేపీని ఓడించాలంటే ఒంటరిగా పోటీ చేస్తే ప్రయోజనం లేదని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా



బీజేపీని ఎదుర్కోవాలంటే ఉమ్మడిగా పోటీ చేయడమే మంచిదనే అభిప్రాయానికి వచ్చాయి. ఇందుకోసం యూపీలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న ఎస్పీ, ఆ తర్వాత బలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కలిసి పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అయితే, సీట్ల విషయంలోనే రెండు పార్టీల మధ్య పొత్తు కుదరడం లేదు. యూపీ అసెంబ్లీలో 403 సీట్లు ఉండగా.. మెజారిటీ కోసం 202 సీట్లు కావాలి. ఎన్నికలకు ముందుగానే కలిసి పోటీ చేసే అంశంపై పార్టీలు చర్చలు జరుపుతున్నాయి. సీట్ల విషయంలోనే ఏకాభిప్రాయం కుదరడం లేదు. అయితే, 403 సీట్లలో కాంగ్రెస్ పార్టీకి 55 వరకు సీట్లు మాత్రమే ఇస్తామని ఎస్పీ చెబుతోంది. గతంతో పోలిస్తే కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు యూపీలో అంత బలంగా లేదని ఎస్పీ అంటోంది. అందుకే, కాంగ్రెస్‌కు భారీ సీట్లు ఇచ్చేందుకు ఎస్పీ సిద్ధంగా లేదు. ఇటీవలి కాలంలో యూపీ సహా అనేక ప్రాంతాల్లో కాంగ్రెస్ వరుసగా ఓడిపోతున్న సంగతి తెలిసిందే. అందుకే, ఆ పార్టీ ఇప్పుడున్న స్థితికి తక్కువ సీట్లే ఇవ్వడం కరెక్ట్ అన్నది ఎస్పీ వాదన. దీంతో ఎస్పీ దాదాపు 350 సీట్లలో పోటీ చేయాల్సి వస్తుంది. 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి యూపీ నుంచి 6 సీట్లు మాత్రమే దక్కాయి. ఈ లోక్‌సభ స్థానాల పరిధిలో 30 అసెంబ్లీ సీట్లు మాత్రమే ఉంటాయి. వీటికి ఇంకొన్ని సీట్లు కలిపి 55 వరకు ఇవ్వాలని ఎస్పీ భావిస్తోంది. అయితే, కాంగ్రెస్ పార్టీ తమకు 150 సీట్లు కావాలని డిమాండ్ చేస్తోంది. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్పీ-కాంగ్రెస్ కలిసి పనిచేశాయి. అప్పట్లో ఎస్పీ 298, కాంగ్రెస్ 105 సీట్లలో పోటీ చేశాయి. ఇందులో ఎస్పీ 47 సీట్లు, కాంగ్రెస్ 7 సీట్లు గెలిచాయి.

## ఢిల్లీలో హై అలర్ట్.. 11 మెట్రో స్టేషన్లు మూసివేత



ఢిల్లీ, అక్టోబర్ 02: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్ చేస్తూ ఇండియా కూటమిలోని పార్టీలు, కాక్రోజ్ జనతా పార్టీ (సీజేపీ)తోపాటు సామాజిక వేత్తలు శుక్రవారం దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో కేంద్రంతోపాటు పోలీసులు బలగాలు అప్రమత్తమయ్యాయి. జంతర్ మంతర్ నుంచి సెంట్రల్ ఢిల్లీకి వచ్చే మార్గంలోని 11 ప్రధాన మెట్రో స్టేషన్లను ఢిల్లీ మెట్రో రైలు కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) తాత్కాలికంగా మూసివేసింది. అలాగే సెంట్రల్ ఢిల్లీలోని మొబైల్, ఇంటర్నెట్ సేవలను కూడా పూర్తిగా నిలిపివేసింది. ఈ నేపథ్యంలో యాప్ బుకింగ్ సేవలు.. ఉబర్, ఓలా, భారత్ ట్యాక్సీ, ఫోన్ పే, గూగుల్ పే పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు న్యూఢిల్లీ జిల్లాలో 163 సెక్షన్ కింద ఆంక్షలు అమల్లో ఉన్నాయని పోలీసులు ప్రకటించారు. జంతర్ మంతర్ వద్ద నిరసనలో పాల్గొనేందుకు అక్కడికి చేరుకున్న ఢిల్లీ మాజీ సీఎం అతిశితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బారికేడ్లను వారంతా తోసుకుని ముందుకెళ్లారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మరో వైపు ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్ చేస్తూ ముంబైలోని శివాజీ పార్క్ వద్ద ఈ రోజు నిరసన చేపట్టనున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ ప్రకటించింది. ఆయన ఆ పదవి నుంచి వైదొలగకపోతే.. దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని తెలిపింది. అక్టోబర్ నెలాఖరు నుంచి దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు చేపడతామని హెచ్చరించింది. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని.. ఆయన క్రిమినల్ కేసు ఎదుర్కోవాల్సి ఉందని సీజేపీ చీఫ్ అభిజిత్ దీప్కే వెల్లడించారు. ఈ పోరాటంలో తాను జైలుకు వెళ్లేందుకు కూడా సిద్ధమని దీప్కే స్పష్టం చేశారు. ఇక సీజేపీ ఏ రాజకీయా పార్టీలో భాగం కాదని.. ఇది స్వతంత్ర ఉద్యమంగా కొనసాగుతుందని కుండబద్దలు కొట్టారు. అయితే ఇండియా కూటమిలోని పార్టీలు చేస్తున్న పోరాటాన్ని ఈ సందర్భంగా దీప్కే అభినందించారు. ఇంకో వైపు అక్టోబర్ 6వ తేదీన ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు ఆందోళనలు చేపట్టనున్న విషయం విదితమే.

## పికప్ వ్యాన్‌ను ఢీకొన్న ట్రక్కు.. ఐదుగురి మృతి

మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పికప్ వ్యాన్‌ను ట్రక్కు ఢీకొనడంతో ఐదుగురు ప్రయాణికులు చనిపోయారు. 21 మంది తీవ్రంగా గాయపడ్డారు. గురువారం అర్ధరాత్రి ఈ ప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అమరావతి జిల్లా ధమన్‌గావ్ సమీపంలోని సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వే చానెల్ 97పై కొంతమంది ప్రయాణికులతో ఓ పికప్ వ్యాన్ అర్ధరాత్రి 12.45 నిమిషాలకు వెళుతోంది. ఆ టైంలో వెనుక నుంచి వచ్చిన ఓ ట్రక్కు.. పికప్ వ్యాన్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో వ్యాన్‌లో ప్రయాణిస్తున్న వారిలో ఐదుగురు అక్కడికక్కడే చనిపోయారు. 21 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయ కార్యక్రమాలు చేపట్టారు. బాధితులను ముందుగా ధమన్‌గావ్ రూరల్ ఆసుపత్రికి తరలించారు. తర్వాత మెరుగైన చికిత్స కోసం వార్ధా మెడికల్ కాలేజీకి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి గురైన పికప్ వ్యాన్‌లోని ప్రయాణికులు.. రాబోయే




దసరా నవరాత్రి పండుగ వేడుకల కోసం మహారాష్ట్రలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం షెగావ్‌కు వెళ్లారు. అక్కడ దుర్గాదేవి విగ్రహాన్ని కొనుగోలు చేసి, పికప్ వ్యాన్‌లో తిరిగి బయల్దేరారు. వ్యాన్ వార్ధా వైపు వెళ్తుండగా ఆ ప్రమాదం జరిగింది. అయితే, గాయపడిన 21 మందిలో ఐదుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. పికప్ వ్యాన్‌ను ట్రక్కు వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో వ్యాన్ పూర్తిగా నుజ్జునుజ్జయింది. వ్యాన్‌లోని భక్తులు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయారు. ట్రక్కు డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగిందా లేక వాహనంపై నియంత్రణ కోల్పోవడంతోనే వ్యాన్‌ను ఢీకొట్టాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పెట్రోల్ ట్యాంక్‌పై యువకుడిని కూర్చోబెట్టుకుని.. సూర్యాపేటలో బైక్‌పై యువకుల వెకిలి చేష్టలు.. !



సూర్యాపేట జిల్లా కేంద్రంలో యువకుల వెకిలి చేష్టలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. గవర్నమెంట్ జూనియర్ కాలేజీ రోడ్డులో ఓ యువకుడిని బైక్ పెట్రోల్ ట్యాంక్‌పై కూర్చోబెట్టుకుని మరో యువకుడు బైక్ నడిపిన ఘటన స్థానికుల దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా బైక్ సీటుపై కూర్చొని ప్రయాణించాల్సిన వ్యక్తిని పెట్రోల్ ట్యాంక్‌పై కూర్చోబెట్టి వాహనం నడపడం ప్రమాదకరమని స్థానికులు చెబుతున్నారు. బైక్ అదుపుతప్పినా, ఎదురుగా వాహనం వచ్చినా ఇద్దరూ కిందపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజీ రోడ్డులోనే కాకుండా పట్టణంలోని పలు ప్రాంతాల్లో కొందరు యువకులు బైక్‌లపై విన్యాసాలు చేస్తూ, ర్యాష్‌గా డ్రైవింగ్ చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. రోడ్లపై వేగంగా బైక్‌లు నడపడం, ప్రమాదకరంగా ప్రయాణించడం వల్ల ఇతర వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు. బహిరంగ రహదారులపై ఇలాంటి ప్రమాదకర డ్రైవింగ్‌ను నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజీ రోడ్డు పరిసరాల్లో నిఘా పెంచి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు

## బిహార్‌లో విషాదం..

### చెరువులో మునిగి నలుగురు బాలికలు మృతి



బిహార్‌లో విషాదం జరిగింది. ఒక చెరువులో మునిగిన నలుగురు బాలికలు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన బిహార్, ఈస్ట్ చంపారన్ జిల్లా, ఇనర్వభార్ పంచాయత్ పరిధిలోని బంకాట్ గ్రామంలో శుక్రవారం జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్ని పహర్‌పూర్ పోలీస్ స్టేషన్ పోలీసులు వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం, బంకాట్ గ్రామానికి చెందిన ఐదుగురు బాలికలు స్థానిక చెరువుకు ఉదయం 9.30 గంటల సమయంలో స్నానం చేసేందుకు వెళ్లారు. ఐదుగురు బాలికలలో నలుగురు నీటిలోకి వెళ్లగా.. ఒక బాలిక ఒడ్డునే ఉండిపోయింది. లోపలికి వెళ్లిన బాలికలు లోతును అంచనా వేయలేకపోయారు. అలా ఇంకా నీటిలోకి వెళ్లి మునిగిపోయారు. కళ్లముందే నలుగురు మునిగిపోవడంతో అక్కడే ఉన్న బాలిక పక్కనే ఉన్న కొందరికి వెంటనే విషయం చెప్పింది. వెంటనే సమాచారం అందుకున్న గ్రామస్తులు, పోలీసులు అక్కడికి చేరుకుని బాలికల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చెరువులో గల్లంతైన నలుగురు బాలికల మృతదేహాల్ని వెలికితీశారు. మృతుల్లో ఇద్దరు అక్కాచెల్లెలు కూడా ఉన్నారు. మృతులంతా 13 ఏళ్లలోపు బాలికలే. వారి వివరాలివి. సోనావతి కుమారి (13), ఆమె చెల్లి ఫూల్వతి కుమారి (10), సోనాలి కుమారి (10), ప్రతిభా కుమారి (12). వీరి మృతదేహాల్ని పోలీసులు స్థానిక మోతిమరి సర్దార్ ఆస్పత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు. పిల్లలు ఇలా మరణించడంతో వారి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. పిల్లలు ఎలా మరణించారో పోస్టుమార్టం రిపోర్టు తర్వాత వెల్లడవుతుందని పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సాయం అందిస్తామని జిల్లా మెజిస్ట్రేట్ సౌరభ్ సుమన్ ప్రకటించారు.

## ఇండియా గ్రీన్ ఎనర్జీ గ్రిడ్‌తో భారీగా డివిడెంట్లు: యూఎన్ క్లైమేట్ చీఫ్

గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్ 3 (జీఈసీ 3) స్కీం భారతదేశ ప్రజలతో పాటు ఆ దేశ ఆర్థిక వ్యవస్థకూ భారీగా లాభాలు తెచ్చిపెడుతుందని యూఎన్ క్లైమేట్ చీఫ్ సైమన్ స్టీల్ అన్నారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన తరువాత స్టీల్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. భారత ఆర్థిక వ్యవస్థ అభివ?ద్ధికి జీఈసీ 3 స్కీం అత్యంత కీలకమైన స్కీంగా ఆయన అభివర్ణించారు. 'భారత గ్రిడ్ స్ట్రెంతెనింగ్ అండ్ బ్యాటరీ స్టోరేజీ పథకం ఆ దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లే కీలక పథకం. ఈ పథకంతో భారత ప్రజలతో పాటు ఆ దేశ ఆర్థిక వ్యవస్థకూ మంచి డివిడెండ్లు వస్తాయి. భారత్‌లో పెరుగుతున్న పునరుత్పాదక ఇంధన సామర్థ్యానికి స్కీం మరింత ఉపకరిస్తుంది. ప్రజల రోజువారి ఇంధన అవసరాలు తీరడంతో పాటు భారత ఆర్థిక వ?ద్ధికి మరింత బూస్ట్ చేకూరుతుంది. మొత్తానికి అంతర్జాతీయ సోలార్ సూపర్‌పవర్‌గా అవతరించడంలో భారత్‌కు జీఈసీ 3 స్కీం దోహదపడుతుంది' అని స్టీల్ పేర్కొన్నారు. భారత్ వంటి భారీ ఆర్థిక వ్యవస్థగల దేశాలు ఇంధన భద్రత, ఆర్థిక వృద్ధిని సాధించేందుకు జీఈసీ3 పథకం వ్యూహాత్మక అవకాశాన్ని కల్పిస్తుందని సైమన్ స్టీల్ చెప్పారు. అంతేకాకుండా బలమైన పవర్ గ్రిడ్లు, బ్యాటరీ స్టోరేజీలతో తయారీ, నిర్మాణం, ఎనర్జీ స్టోరేజీ రంగాల్లో మరిన్ని ఉద్యోగావకాశాలు కలుగుతాయన్నారు. కాగా.. వాతావరణ మార్పులపై ఐక్యరాజ్యసమితి ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్‌కు స్టీల్ కార్యనిర్వాహక సెక్రటరీగా ఉన్నారు. ఇక జీఈసీ 3 స్కీంతో 135 గిగావాట్ల పునరుత్పాదక శక్తిని సరఫరా చేయడానికి, అనుసంధానించడానికి అంతరాష్ట్ర ట్రాన్స్‌మిషన్ సిస్టమ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయనున్నారు. అలాగే, గ్రిడ్ స్థిరత్వాన్ని కొనసాగించేందుకు పునరుత్పాదక వనరుల నుంచి గ్రిడ్ ఆపరేటర్లు అప్పుడప్పుడు శక్తిని పరిమితం చేస్తుంటారు.

# రేవంత్, కేటీఆర్ ఆస్తులపై విచారణ జరపాలి

### ఎంపీ రఘునందన్ రావు డిమాండ్



హైదరాబాద్, అక్టోబరు 2, (న్యూస్ పల్స్) రేవంత్, కేటీఆర్ ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు రఘునందన్ డిమాండ్సోమవారం లోగా లేఖ రాయాలని, లేదంటే తానే రాస్తానని వెల్లడితన ఆస్తిపైనా విచారణకు సిద్ధమని ప్రకటించిన బీజేపీ ఎంపీసంగారెడ్డి : తెలంగాణ రాజకీయాల్లో ఆస్తుల విచారణ సవాళు మరింత ముదురుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలలోని నేతలు దొంగలేనని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంలో ఈరోజు మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి, కేటీఆర్ తమ ఆస్తులపై విచారణ కోరుతూ సోమవారం లోగా హైకోర్టుకు లేఖ రాయాలని రఘునందన్ సవాల్ విసిరారు. ఒకవేళ వారు స్పందించకపోతే, తానే స్వయంగా హైకోర్టుకు లేఖ రాస్తానని స్పష్టం చేశారు. అవసరమైతే ముగ్గురం కలిసి సిట్టింగ్ జడ్జికి విచారణ కోసం విజ్ఞప్తి చేద్దామని, తన ఆస్తులపైనా విచారణకు తాను సిద్ధమేనని ప్రకటించారు. ఇటీవల సిరిసిల్ల సభలో కేటీఆర్ ఆస్తుల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణలు చేయగా, దానికి ప్రతిగా తమ ఇద్దరి కుటుంబాల ఆస్తులపైనా న్యాయ విచారణ జరిపించాలని కేటీఆర్ సవాల్ చేశారు. ఈ సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో ఇప్పుడు బీజేపీ కూడా ఈ అంశాన్ని తెరపైకి తేవడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

## హీరో పైలట్ స్మిత్‌కు ప్రధాని మోదీ ఫోన్ కాల్..

### ఆరోగ్య పరిస్థితిపై ఆరా !
### 74 మంది ప్రాణాలను కాపాడిన కెప్టెన్ స్మిత్‌తో మాట్లాడిన ప్రధాని మోదీ
### స్మిత్ ధైర్య సాహసాలను కొనియాడి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష
### యూఏఈ ఆసుపత్రిలో కోలుకుంటున్న పైలట్
### ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్న వైద్యులు
### భారత రాయబార కార్యాలయం పూర్తి సహాయం అందిస్తోందని వెల్లడి

ఫ్లైదుబాయ్ విమానంలో కాక్‌పిట్‌లో ప్రాణాపాయ దాడిని ఎదుర్కొని, 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చుర్‌తో ప్రధాని నరేంద్ర మోదీ నేడు ఫోన్‌లో మాట్లాడారు. ఆయన ధైర్య సాహసాలను మనస్ఫూర్తిగా ప్రశంసించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన కెప్టెన్ స్మిత్ సాహసాన్ని, ఆయన చూపిన సమయస్ఫూర్తిని ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుతం యూఏఈలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కెప్టెన్ స్మిత్.. విమానంలో జరిగిన భయానక ఘటన గురించి ప్రధానికి వివరించారు. మత ఛాందసవాదిగా భావిస్తున్న కో-పైలట్ దాడిని ఎదుర్కొనే ధైర్యం తనకు ఎలా వచ్చిందో తెలిపారు. అంతకుముందు గురువారం కూడా ప్రధాని మోదీ.. స్మిత్ కుటుంబ సభ్యులతో మాట్లాడి, ఆయన సాహసాన్ని కొనియాడారు. భారత ప్రభుత్వం, విదేశాంగ మిషన్లు పైలట్‌కు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తున్నాయని ప్రధాని వారికి భరోసా ఇచ్చారు. ఆరోగ్యం నిలకడగా ఉంది: భారత రాయబారిప్రస్తుతం యూఏఈలోని ఆసుపత్రిలో కోలుకుంటున్న కెప్టెన్ స్మిత్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. యూఏఈలో భారత రాయబారి దీపక్ మిట్టల్.. స్మిత్ మచ్చుర్‌ను, ఆయన కుటుంబాన్ని ఆసుపత్రిలో పరామర్శించారు. "ఆయన మాతో స్వేచ్ఛగా మాట్లాడారు. నవ్వుతూ, ఉల్లాసంగా కనిపించారు. ఇది మాకు, ముఖ్యంగా ఆయన కుటుంబానికి ఎంతో ఉపశమనాన్ని ఇచ్చింది" అని రాయబారి తెలిపారు. స్మిత్‌కు అత్యుత్తమ వైద్యం అందుతోందని, యూఏఈ అధికారులతో భారత రాయబార కార్యాలయం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని మిట్టల్ వివరించారు. దాడి జరిగిన తర్వాత సౌదీ అరేబియా నుంచి స్మిత్‌ను ప్రత్యేక విమానంలో దుబాయ్‌లోని ఆసుపత్రికి తరలించారు. "కెప్టెన్ స్మిత్ ఎంతో ధైర్యాన్ని, సాహసాన్ని ప్రదర్శించి పెను విషాదాన్ని నివారించారు. ఎన్నో విలువైన ప్రాణాలను కాపాడారు. భారతదేశపు ఈ వీర పుత్రుడిని చూసి మేం గర్విస్తున్నాం. ఆయనకు పూర్తి సహకారం అందిస్తాం" అని అంతకుముందు ఒక ఇంటర్వ్యూలో మిట్టల్ పేర్కొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

కురవి మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కురవి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యం, శాంతి, సమానత్వం వంటి విలువలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేంద్ర కుమార్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి గార్లపాటి వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు అవిరే మోహన్ రావు, బానోత్ తుకారాం నాయక్, మండల కార్యదర్శి శ్యామల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు దడిగల శరత్, కురవి మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు దైద భద్రయ్య, దడిగల వీరేందర్, జిల్లా యూత్ నాయకులు గార్లపాటి భరద్వాజ్, కురవి బీఎల్ఏ నాగరాజ్, రేకుల తండా గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతు లాలా నాయక్, కురవి మండల నాయకులు బానోతు లక్ష్మణ్ నాయక్, మిరియాల లచ్చయ్య, తరాల నాగరాజ్, బత్తిని వీరభద్రం, కర్నాటి నాగన్న తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రానీచందర్ రావు

### చిలకలగూడలో 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో పాల్గొన్న రానీచందర్ రావు

జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రానీచందర్ రావు వారికి ఘనంగా నివాళులర్పించారు. ఇరువురు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సికింద్రాబాద్ చిలకలగూడ పరిధిలో నిర్వహించిన 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో పాల్గొని స్వయంగా చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో రానీచందర్ రావు మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక దేశవ్యాప్తంగా చేపట్టిన అతిపెద్ద కార్యక్రమాల్లో 'స్వచ్ఛ భారత్' ముఖ్యమైనదని గుర్తుచేశారు. పరిశుభ్రమైన సమాజం ఉండాలన్నది గాంధీజీ జీవితాశయమని, ఆ ఆశయాన్ని నిజం చేస్తూ ప్రధాని మోదీ గారు స్వచ్ఛ భారత్ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన గాంధీజీకి, 'జై జవాన్ – జై కిసాన్' నినాదంతో దేశాన్ని నడిపించిన మహనీయుడు లాల్ బహదూర్ శాస్త్రి గారికి తన హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడూ ఇందులో భాగస్వామి కావాలని రామచందర్ రావు గారు పిలుపునిచ్చారు. మన ఇళ్లతో పాటు వీధులు, ఊళ్లను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరూ ప్రతినబూనాలన్నారు. మనమందరం కలిసికట్టుగా చేసే ఈ చిన్న ప్రయత్నాలతోనే మన దేశం మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యంగా, అందంగా మారుతుందని ఆయన స్పష్టం చేశారు.

# వివేకా హత్య కేసులో ఎంపీ అవినాష్ రెడ్డికి ఈడీ నోటీసులు

### ఈ నెల 14న విచారణకు హాజరుకావాలని స్పష్టీకరణ
### రూ.40 కోట్ల డీల్‌పై మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు
### గతంలో అవినాష్ రెడ్డి ఇంట్లో రూ.24 లక్షలు స్వాధీనం చేసుకున్న అధికారులు
### సీబీఐ ఛార్జిషీట్ ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేసిన ఈడీ

హైదరాబాద్మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆర్థిక లావాదేవీలు, మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), కడప వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది. అక్టోబర్ 14న హైదరాబాద్‌లోని తమ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసులో రూ.40 కోట్ల డీల్ జరిగిందనే ఆరోపణలపై ఈడీ ప్రధానంగా దృష్టి సారించింది. వివేకా హత్య కేసులో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్, ఛార్జిషీట్ల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. 2025 ఆగస్టులో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేసింది. హత్య కోసం కుట్రదారులు సమకూర్చాలనుకున్న రూ.40 కోట్లు ఎక్కడి నుంచి తీసుకురావాలనుకున్నారు? అంత పెద్ద మొత్తాన్ని వారికి ఎవరు అందించారు? అనే కోణంలో ఈడీ ఆరా తీస్తోంది. అలాగే, హత్యలో పాల్గొన్న నిందితులకు అడ్వాన్స్‌గా ఇచ్చిన రూ.4 కోట్ల నగదు మూలాలపై కూడా దర్యాప్తు ముమ్మరం చేసింది. 2019 నుంచి నిందితులు, అనుమానితుల బ్యాంకు లావాదేవీలు, నిధుల కదలికలపై నిశితంగా పరిశీలిస్తోంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ ఇప్పటికే పలువురిని విచారించింది. అప్రూవర్‌గా మారిన దస్తగిరితో పాటు ఇతర నిందితులైన ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్‌రెడ్డిలను ప్రశ్నించి వారి నుంచి కీలక వివరాలు సేకరించింది. దీనికి కొనసాగింపుగా గతంలో ఆగస్టు 21న హైదరాబాద్, కడప జిల్లాల్లోని ఆరు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో భాగంగా ఎంపీ అవినాష్ రెడ్డి నివాసంలో లెక్కల్లో చూపని రూ.24 లక్షల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నగదుతో పాటు రెండు లాకర్ల తాళాలు, కొన్ని కీలకమైన దస్త్రాలను కూడా అప్పట్లో సేకరించారు. గత సోదాల్లో లభించిన ఆధారాలు, ఇతర నిందితుల విచారణలో వెల్లడైన అంశాల ఆధారంగానే తాజాగా అవినాష్ రెడ్డిని ప్రశ్నించాలని ఈడీ నిర్ణయించినట్టు తెలుస్తోంది. వివేకా హత్యకు ముందు, ఆ తర్వాత జరిగిన ఆర్థిక లావాదేవీలు, నిధుల మళ్లింపు మార్గాలపై అవినాష్ రెడ్డి నుంచి వివరాలు రాబట్టే అవకాశం ఉంది. ఈ పరిణామంతో వివేకా హత్య కేసులో దర్యాప్తు మరోసారి కీలక దశకు చేరుకుంది.

# మైనారిటీ ఓటర్ల పేర్లు తొలగించేందుకు యత్నం.. బీజేపీ నేతపై కేసు నమోదు

బెంగళూరు: ఎన్నికల సంఘం (ఈసీ) చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో 'ఫారం-7' దరఖాస్తుల ద్వారా మైనారిటీ వర్గానికి చెందిన పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నించారు. బూత్ స్థాయి ఏజెంట్ ఫిర్యాదుతో బీజేపీ నేతతో పాటు మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కర్ణాటకలోని బెళగావి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సెప్టెంబర్ 22న బీజేపీ నేత రవి పాటిల్ మరో 25 మందితో కలిసి, బెళగావి నార్త్ అసెంబ్లీ నియోజకవర్గంలోని వార్డు నంబర్ 12లో బూత్ స్థాయి ఏజెంట్‌గా పనిచేస్తున్న మీరాసాబ్ సనదిని సంప్రదించారు. ప్రస్తుత ఓటర్ల జాబితాలో ఒక పేరును చేర్చడం లేదా తొలగించడంపై అభ్యంతరం వ్యక్తం చేయడానికి ఉపయోగించే 'ఫారం-7' దరఖాస్తుల ద్వారా ముస్లిం వర్గానికి చెందిన 198 మంది ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించేందుకు వారు ప్రయత్నించారు. కాగా, నకిలీ పత్రాలను సృష్టించి, అవి అసలైనవిగా, ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో) జారీ చేసినట్లుగా వారు తప్పుగా పేర్కొన్నారు. బూత్ స్థాయి అధికారికి (బీఎల్వో)కు వాటిని సమర్పించడంతో పాటు ఒత్తిడి తెచ్చారు. మరో వ్యక్తితో ఫోన్‌లో మాట్లాడించి ఈఆర్వోగా నమ్మించారు. ముస్లిం వర్గానికి చెందిన 198 మంది ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించేందుకు వినియోగించిన



'ఫారం-7' దరఖాస్తులపై సంతకాలు తీసుకున్నారు. అయితే బీజేపీ నేత రవి పాటిల్, ఇతర వ్యక్తులు సమర్పించిన 'ఫారం-7' దరఖాస్తుల్లో తనతో పాటు తన కుటుంబ సభ్యుల పేర్లు కూడా ఉన్నట్లు తెలుసుకుని బూత్ స్థాయి ఏజెంట్ మీరాసాబ్ సనది షాక్ అయ్యారు. కేవలం ముస్లిం వర్గానికి చెందిన ఓటర్లను జాబితా నుంచి తొలగించాలన్న లక్ష్యంతో వారు కుట్ర పన్నడంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ముస్లిం ఓటర్ల పేర్లను తొలగించడం ద్వారా వారిలో ఆగ్రహం రగిలించి తద్వారా హింస, శాంతిభద్రతలకు భంగం కలిగించే పరిస్థితులను సృష్టించేందుకు నిందితులు ప్రయత్నించినట్లు ఫిర్యాదులో ఆరోపించారు. ఈ నేపథ్యంలో బీజేపీ నేత రవి పాటిల్‌తో పాటు మరి కొందరిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు బెళగావి పోలీస్ అధికారి తెలిపారు. అయితే ముస్లిం ఓటర్లను లక్ష్యంగా చేసుకుని 'ఫారం-7' దరఖాస్తులను ఉపయోగించారన్న ఫిర్యాదుల నేపథ్యంలో బీదర్, మైసూరులో కూడా ఇలాంటి కేసులు నమోదయ్యాయి.

## కల్యాణలక్ష్మి రద్దుకు కాంగ్రెస్ కుట్రలు : బీఆర్ఎస్ ఆసిఫాబాద్ నాయకుల ఆరోపణ

కుమ్రం భీం ఆసిఫాబాద్ : కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ స్కీంలతో పేదింటి ఆడబిడ్డలకు మేనమామల కేసీఆర్ ఆదుకున్నారని బీఆర్ఎస్ ఆసిఫాబాద్ నాయకులు అన్నారు. ఈ రెండు పథకాలను ప్రారంభించి 12 సంవత్స రాలు గడుస్తున్న సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శాసన సభ్యురాలు కోవ లక్ష్మి ఆదేశాల మేరకు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూపేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ. 1,00,116 కానుకగా అందించాలన్న ఆలోచన కేసీఆర్‌కు తప్ప, ప్రపంచంలోని ఏ నాయకుడికి రాలేదని పేర్కొన్నారు. ఈ పథకాలు రాష్ట్రంలో బాల్య వివాహాలను కూడా తగ్గించిందని వెల్లడించారు. గత పన్నెండేళ్లలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా 16.78 లక్షల పేద కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కల్యాణలక్ష్మి పథకాన్ని నీరుగార్చడమే కాకుండా, పూర్తిగా రద్దు చేసే కుట్రలు జరుగుతున్నాయని అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ అహ్మద్, సింగిల్ విండో చైర్మన్ అలీ భాయ్ , మారుసుకోలా సరస్వతి , కౌన్సిలర్లు సలాం, రాజంపేట సర్పంచ్ పోషన్న, ఉపయోగం సర్పంచ్ లక్ష్మి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంధం శ్రీనివాస్ , టౌన్ అధ్యక్షుడు ఆహేమద్ బిన్ అబ్దుల్లా , నిస్సార్ , సమద్ , సాయి శ్రవణ్ , గుండా శ్యామ్ ,రవి, యాదగిరి , మహిళా నాయకులు సుప్రజ , ఉమ , భీం భాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేయండి అన్నా

### బీసీ రాజ్యాధికార యాత్రలో భాగంగా ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు కలిసి మాట్లాడిన తీన్మార్ మల్లన్న



అక్టోబర్ 9వ తేదీన జరగబోతున్న ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అనుబంధ ×బహుజన్ వర్కర్స్ యూనియన్ (ఃచిజ)×కు మద్దతు ఇవ్వాలని కోరారు. ఆర్టీసీ కార్మికుల కోసం కోట్లాడుతున్న ఏకైక యూనియన్ ఃచిజ మాత్రమే అని,ఎన్నికల్లో గెలిచిన ఆరు నెలల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయించి తీరుతాం అని హామీ ఇచ్చారుఆర్టీసీ కార్మికుల హక్కులు, ఆత్మగౌరవం కోసం కత్తెర గుర్తుపై ఓటు వేసి బహుజన్ వర్కర్స్ యూనియన్‌ను గెలిపించాలని డ్రైవర్లు, కండక్టర్లను తీన్మార్ మల్లన్న కోరారు.

## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం..

### ఏడుగురు మృతి.. 21 మందికి గాయాలు



మహారాష్ట్రలో శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మరణించగా, 21 మంది గాయపడ్డారు. వీరిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. పికప్ వ్యాన్‌ను ట్రక్కు ఢీకొనడంతో ఈ ఘటన జరిగింది. ఈ ఘటన శుక్రవారం ఉదయం, మహారాష్ట్ర, అమరావతి జిల్లా, ధామంగోన్ రైల్వే స్టేషన్ సమీపంలోని సమృద్ధి ఎక్స్‌ప్రెస్ వేపై ఛానల్ 97 సమీపంలో జరిగింది. కొంతమంది భక్తులు ఒక పికప్ వ్యాన్‌లో నవరాత్రి వేడుకలు జరుపుకొనేందుకు ఒక ఆలయానికి బయల్దేరారు. బుల్దానా జిల్లాలోని షెగావ్ం నుంచి వార్ధాకు వెళ్తుండగా పికప్ వ్యాన్‌ను ఒక ట్రక్కు ఢీకొంది. ట్రక్కు వేగంగా ఢీకొనడంతో పికప్ వ్యాన్‌లోని ఐదుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు ఆస్పత్రికి తీసుకెళ్తుండగా ప్రాణాలు కోల్పోయారు. మరో 21 మంది గాయపడ్డారు. వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. ఘటన గురించి సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. బాధితుల్ని వాహనం నుంచి బయటకు తీశారు. క్షతగాత్రుల్ని వెంటనే స్థానిక ఆస్పత్రులకు తరలించారు. దామంగోన్ రూరల్ ఆస్పత్రిలో బాధితులకు చికిత్స అందుతోంది. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఏంటో ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ప్రమాద మృతులకు మహారాష్ట్ర డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ నివాళి అర్పించారు. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు.

## రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

చుంచుపల్లి : రోడ్డు ప్రమాదంలో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి చెందిన సంఘటన కొత్తగూడెం విద్యానగర్ కాలనీ హనుమాన్ ఆలయం సమీపంలో ప్రధాన రహదారి వద్ద చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. వేపలగడ్డకు చెందిన రొంకు సత్యనారాయణ (27) హైదరాబాద్‌లోని విప్రో కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. వర్క్‌ఫ్రం హోమ్‌లో భాగంగా స్వగ్రామానికి వచ్చిన ఆయన గురువారం రాత్రి పనినిమిత్తం కొత్తగూడెం వచ్చి తిరిగి అర్ధరాత్రి సమయంలో ఇంటికి వెళ్తుండగా ఎదురుగా వచ్చిన కుక్కను తప్పించబోయి ద్విచక్రవాహనంతో డివైడర్‌ను ఢీకొట్టి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో అతడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. చేతికందిన కుమారుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.



# వణికే చలిలో ఫ్రీజింగ్ కీళ్ళనొప్పులా? తగ్గాలంటే బెస్ట్ టిప్స్ ఇవే!



చలికాలం వచ్చింది. చలికాలంలో చాలా మంది కీళ్ళ నొప్పులతో బాధ పడుతూ ఉంటారు. ఉదయం నిద్ర లేచే సరికి కనీసం నడవలేని స్థితికి కూడా వెళ్తూ ఉంటారు. కీళ్ల నొప్పులు, ఒంటి నొప్పులతో బాధపడే వారి సంఖ్య ఈ సీజన్ లో విపరీతంగా ఉంటుంది. కీళ్లు గట్టి పడిపోవడం, జాయింట్లు సహకరించకపోవడంతో చాలామంది ఇబ్బందులు పడుతూ ఉంటారు. విటమిన్ డీ సప్లిమెంట్ తో కీళ్ళ నొప్పులకు చెక్ ఇక అలాంటి వారు కొన్ని చిన్న చిట్కాలతో ఈ నొప్పులు, బాధల నుండి ఉపశమనం పొందవచ్చు. చలికాలంలో చాలా మందికి విటమిన్ డీ లోపం వస్తుంది. సూర్య రశ్మి శరీరానికి తగలక విటమిన్ డీ లోపం ఏర్పడుతుంది. ఈ విటమిన్ డీ లోపాన్ని నివారించటం కోసం విటమిన్ డీ సప్లిమెంట్ తీసుకోవటం ఎంతో మంచిది. దీనివలన విటమిన్ డీ లోపం తగ్గి నొప్పులు తగ్గుతాయి. "ప్రతిరోజూ భోజనం తర్వాత మజ్జిగ తాగుతున్నారా? గుండె ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుంది?" కీళ్ళ నొప్పులు తగ్గాలంటే ఇది తప్పనిసరి చలికాలం కీళ్ళ నొప్పులతో బాధపడేవారు శరీరాన్ని హైడ్రేటెడ్ గా చూసుకోవాలి. శరీరం డీ హైడ్రేట్ కాకుండా తగిన నీళ్ళు తాగాలి. చలికాలం మనకు తెలీకుండానే తక్కువ నీళ్ళు తాగుతామని, ఫలితంగా బాడీ డీ హైడ్రేట్ అవుతుందని చెప్తున్నారు. ఫలితంగా కీళ్ళనొప్పుల సమస్య వస్తుందని అంటున్నారు. కనుక శరీరం హైడ్రేటెడ్ గా ఉంటే కీళ్ళ నొప్పులు కాస్త తగ్గే అవకాశం ఉందని చెప్తున్నారు. వేడిగా ఉంటేనే మంచి రిజల్ట్స్ చలికాలం చలికి శరీరంలో నొప్పులు, వాపులు బాధిస్తాయి. ముఖ్యంగా కీళ్ళ వాతం ఉన్నవారికి చలి కారణంగా ఫ్రీజింగ్ సెన్సేషన్ వస్తుంది. కనుక శరీరం వెచ్చగా ఉండేలా చూసుకోవాలి. వేడి కాపడం పెట్టుకుంటే కూడా కీళ్ళ నొప్పుల నుండి కాస్త ఉ పశమనం లభిస్తుంది. లోకి సిక్కోలు కుర్రోడు ।కీళ్ళ నొప్పులు తగ్గాలంటే సమతుల ఆహారం ఇక కీళ్ళ నొప్పులు బాగా బాధిస్తున్న వారు ఈ శీతాకాలంలో సల్ఫర్ ఎక్కువగా ఉన్న ఆహారాలు తినాలి. అలాగే క్యాల్షియం ఎక్కువగా ఉన్న ఆహారాలు తినాలి.కీళ్ళ నొప్పులు బాధించేవారు సమతుల ఆహారాన్ని తీసుకోవాలి. అప్పుడు మన శరీరానికి కావాల్సిన పోషకాలు సంవృద్ధిగా అంది కీళ్ళ నొప్పుల నుండి ఉపశమనం లభిస్తుంది. ఇక ఆహారంలో ముఖ్యంగా సిట్రస్ ఫ్రూట్స్, టమాటాలు, క్యాబేజీ, బచ్చలికూర వంటివి ఆహారంలో భాగంగా చేసుకుంటే కీళ్ళ వాతం నుండి రిలీఫ్ వస్తుంది.

# పసుపును ఎక్కువగా తీసుకుంటున్నారా? ఇది ఎంత డేంజరో తెలుసా?

పసుపు అనేది ఆయుర్వేదం నుండి వచ్చిన ఒక ప్రసిద్ధ మసాలా ద్రవ్యం. ఇది తన యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. పసుపు ఆరోగ్యానికి ఎన్నో లాభాలను అందించగలదు, అయితే, ఏదైనా మంచి వస్తువును అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అనేది మనందరికీ తెలిసిన విషయమే. అదే విధంగా, పసుపును అధికంగా తీసుకోవడం వల్ల కూడా కొన్ని దుష్ప్రభావాలు కలుగుతాయి. దీన్ని సరైన మోతాదులోనే తీసుకోవడం మంచిది. పసుపు ఎక్కువగా తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాలు 1. జీర్ణవ్యవస్థపై ప్రభావం పసుపులో ఉండే కర్కుమిన్ రసాయనం అధిక మోతాదులో తీసుకుంటే, ఇది జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. కడుపు నొప్పి, వికారం, అతిసారం వంటి జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. గ్యాస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది.ఇది చురుకైన కడుపు లేదా ఆమ్ల పిత్తం (అసిడ్ రిఫ్లక్స్) ఉన్నవారికి హానికరంగా ఉ ంటుంది. "పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు.. పొరపాటున తిన్నారో..?" 2. రక్తహీనత పసుపు రక్తాన్ని పలుచబెట్టే లక్షణాన్ని కలిగి ఉ ంటుంది. అధికంగా తీసుకుంటే, రక్తం గడ్డకట్టడం మందగించవచ్చు. ఇది సర్జరీలు చేయించుకోవాల్సిన పరిస్థితులలో ప్రమాదకరమవుతుంది. పసుపు రక్తం గడ్డకట్టే ప్రక్రియను ప్రభావితం చేయవచ్చు. 3 రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడం డయాబెటిస్ ఉన్నవారు పసుపును అధికంగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పడిపోవచ్చు. కొంతమందికి పసుపు పట్ల అలర్జీ రియాక్షన్లు రావచ్చు. ఇది చర్మంపై దద్దుర్లు, చర్మం ఎర్రబడటం లేదా దురదకు దారితీస్తుంది. 4. మూత్రపిండాల సమస్యలు పసుపులో ఆక్సలేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఎక్కువగా తీసుకుంటే, కిడ్నీ రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంది. పసుపు, రక్తం పలుచబెట్టే మందులు, డయాబెటిస్, లేదా బీపీ మందులతో కలిసితే, దుష్ప్రభావాలు మరింత పెరిగే అవకాశం ఉంది. "ఖాళీ కడుపుతో ఈ



ఒక్కజ్యూస్ తాగితే చాలు.. ఫ్యాట్ మొత్తం కరిగిపోవాల్సిందే!" 5. గర్భిణీ స్త్రీలపై ప్రభావం గర్భిణీ స్త్రీలు అధిక పసుపు తీసుకుంటే, ఇది గర్భస్రావం (మిస్కేరేజ్) లేదా హార్మోన్ల అసమతులతలకు దారితీస్తుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అధిక పసుపు తీసుకోవడం ద్వారా ఎస్ట్రోజెన్ హార్మోన్ల స్థాయిలు ప్రభావితమవుతాయి. హార్మోన్ సంబంధిత సమస్యలు ఉన్నవారు వైద్యుడి సలహా తీసుకోవాలి. 6. లివర్ పై ప్రభావం పసుపు అధికంగా తీసుకోవడం వల్ల లివర్ పై ఒత్తిడి పెరుగుతుంది, ఇది కాలేయ ఆరోగ్యం దెబ్బతినే అవకాశాన్ని పెంచుతుంది. అధిక మోతాదులో పసుపు తీసుకోవడం వల్ల చర్మం పసుపు రంగులోకి మారే అవకాశం ఉంది. ఎంత పసుపు తీసుకోవాలి? సాధారణంగా, రోజుకు 3 గ్రాముల పసుపును తీసుకోవడం ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది. అయితే, మీరు ఏదైనా ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నట్లయితే లేదా ఏదైనా మందులు తీసుకుంటున్నట్లయితే, పసుపును తీసుకోవడానికి ముందు మీ వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. పసుపు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది కానీ, సమతుల్యతే ఆరోగ్యం అని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి.

# ప్రతిరోజూ భోజనం తర్వాత మజ్జిగ తాగుతున్నారా?

మజ్జిగ భారతీయ ఆహార సంస్కృతిలో ముఖ్యమైన భాగం. భోజనం తర్వాత మజ్జిగ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది శరీరానికి శక్తిని అందించడంతో పాటు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా కడుపు సమస్యలు తగ్గుతాయి, శరీర వేడి నియంత్రిస్తుంది. మజ్జిగలో జీలకర్ర పొడి, తేనె, మిరియాల పొడి కలిపి తాగితే అదనపు ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. 1. జీర్ణవ్యవస్థకు మేలు మజ్జిగలో ప్రొబయోటిక్స్ ఉండడం వల్ల పేగు ఆరోగ్యం మెరుగవుతుంది. ఇవి మంచివిధమైన బ్యాక్టీరియాను పెంపొందించి ఆహారాన్ని సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. భోజనం తర్వాత మజ్జిగ తాగడం గ్యాస్, అపచయం వంటి సమస్యలను తగ్గిస్తుంది. మజ్జిగ తాగడం వల్ల చర్మానికి మెరుపు అందిస్తుంది. ఇది లోపల నుండి చర్మాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. "శీతాకాలంలో ఆకుకూరలు వీరికి డేంజర్... తెలుసుకోండి!" 2. శరీర శీతలీకరణ మజ్జిగ శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడుతుంది. భోజనం తర్వాత మజ్జిగ తాగడం గర్భిణీ స్త్రీలు లేదా ఎక్కువ వేడి పనులు చేసే వారికి చాలా ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగలో ఉండే పానీయాలు , జీరకాలు శరీరంలోని హానికరమైన టాక్సిన్లను బయటకు తీసివేయడంలో సహాయపడతాయి. ఇది కాలేయం, మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. 3. తేలికపాటి కొవ్వు నిర్వహణ మజ్జిగ తక్కువ కొవ్వును కలిగి ఉ ంటుంది, కాబట్టి ఇది భారం పెరగకుండా శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ముఖ్యంగా డైట్ చూసుకునే వారు మజ్జిగను తీసుకోవడం ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం. భోజనం తర్వాత మజ్జిగ తాగడం గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. 4. హృదయ ఆరోగ్యం మజ్జిగలో ఉండే పోషకాలు రక్తపోటు స్థాయిలను నియంత్రిస్తాయి. ఇది హృదయానికి మేలు చేస్తుంది మరియు గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మజ్జిగలో క్యాల్షియం, విటమిన్ ఆ లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఎముకల బలానికీ ఆరోగ్యానికీ అవసరం. మజ్జిగను ప్రతిరోజూ తాగడం వలన ఎముకల సమస్యలు, ఆస్టియోపొరోసిస్ వంటి వ్యాధులు దూరంగా ఉంటాయి. తినేముందు ఒక్కసారి ఆలోచించండి.." ఖనీలివతీవట ఃఎ ఎఖఒ ంబీఇఃబితినీని 2025.. ఆవశ్రీష్త్రతి అజీజూతిబిజీశ్రీబ లోకి సిక్కోలు కుర్రోడు । భోజనం తర్వాత మజ్జిగ తాగడం శరీరానికి చాలా ఆరోగ్యకరమైన అలవాటు. ఇది శరీరానికి ఉపశమనం కలిగించి, జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. కాబట్టి రోజువారీ జీవనశైలిలో మజ్జిగను తప్పనిసరిగా భాగం చేసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జలుబు లేదా గోరువెచ్చని వాతావరణం ఉన్నపుడు మజ్జిగను అధికంగా తాగకూడదు.

# మీడియా మీటింగ్‌లో క్యాన్సర్ చికిత్స చెప్పేసిన మాజీ ఎంపీ.. ఆంకాలజిస్టులు



మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నేత నవజ్యోత్ సింగ్ సిద్ధూ పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఇటీవల ఒక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా తన భార్య క్యాన్సర్ చికిత్సపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. వాటిపై వివాదం రాజుకుంది. పలువురు వైద్యులు సిద్ధూ చెప్పిన మాటలను తప్పుపడుతున్నారు. అలా జరిగే ఛాన్స్ లేదంటూ బల్లగుద్ది చెబుతున్నారు. క్యాన్సర్ వ్యాధి చికిత్సలో కీమోథెరపీ, సర్జరీ మరియు రేడియేషన్ లదే కీలక పాత్ర. దీని బారి నుంచి బయటపడటానికి ఇతర మ్యాజిక్ ఫార్ములాలు ఏవీ లేవని ఆంకాలజిస్టులు చెబుతున్నారు. కానీ సిద్ధూ మాత్రం తన భార్య ఆ ప్రాణాంతకమైన వ్యాధిని సమతుల ఆహారం ద్వారా జయించారని చెప్పడం వివాదానికి దారితీసింది. కేవలం సంచలనం సృష్టించడం మరియు ప్రజలను తప్పుదారి పట్టించడం కోసం మాత్రమే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారంటూ క్యాన్సర్ వైద్యులు నిందించారు. "కాంగ్రెస్‌లో ఫస్ట్ వికెట్ డౌన్: పార్టీని గెలిపించలేని ప్రతి పీసీసీ అధ్యక్షుడి మీదా..!" తన భార్య బ్రెస్ట్ క్యాన్సర్‌ను జయించేందుకు పాల ఉత్పత్తులతో పాటు చక్కెర తినకపోవడం ప్రధాన కారణమని సిద్ధూ ఇటీవల విలేకరుల సమావేశంలో తెలిపారు. అంతేకాకుండా పసుపు మరియు వేపను ఎక్కువగా తినేదని, ఇది నయం చేయలేని క్యాన్సర్‌ను సైతం దూరం చేయడంలో సహాయపడిందని ప్రకటించారు. వైద్యులు ఆమెకు 5 శాతం మాత్రమే అవకాశం ఇచ్చారని వెల్లడించారు. అయినప్పటికీ సమతులిత ఆహారం మరియు జీవనశైలి అనుసరించడం ద్వారా స్టేజ్ 4 క్యాన్సర్‌ను అధిగమించిందంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రసారం చేయబడ్డాయి. ఈ వ్యాఖ్యలపై పలువురు వైద్యులు తీవ్రంగా స్పందించారు. 'కేవలం ఒక మ్యాజిక్ ఫార్ములా ద్వారా చికిత్స చేయడానికి క్యాన్సర్ అనేది ఒకే వ్యాధి కాదు. క్యాన్సర్ కు సంబంధించిన ఉప రకం, నిర్దిష్ట క్యాన్సర్ కణాలలో జన్యు మార్పులు, మూల అవయవం, రోగనిర్ధారణ సమయంలో వ్యాధి వ్యాప్తి మరియు పరిధి సహా పలు కారకాలపై చికిత్స వ్యూహం ఆధారపడి ఉంటుంది' అని మ్యాక్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ చైర్మన్ డాక్టర్ హరిత్ చతుర్వేది తెలిపారు. 'డైట్ కంట్రోల్ లేదా డైట్ రీఏరేంజ్‌మెంట్‌లు, సహజ సిద్ధమైన పదార్థాలు తినడం వంటి మార్గాలు చికిత్సను భర్తీ చేయలేవు' అని మరో ఆంకాలజీ కన్సల్టెంట్ వెల్లడించారు. దేశంలో ఏటా 9 లక్షల మందికి పైగా ప్రాణాలను బలిగొంటున్న ఈ వ్యాధిపై ప్రజలను తప్పుదారి పట్టించడం ద్వారా సమాజానికి హాని తలపెట్టారంటూ సిద్ధూపై ఆంకాలజిస్టులు ఫైర్ అవుతున్నారు.

# స్వీట్స్ తిన్న వెంటనే నీరు తాగుతున్నారా?.. అయితే ఈ విషయాలు తెలుసుకోని తినండి.

తీపిపదార్థాలు తినడం మనకి ఆనందం కలిగించడంతో పాటు శరీరానికి తాత్కాలిక శక్తిని అందిస్తుంది. స్వీట్స్ తినడం తర్వాత నీరు తాగడం అనేది చాలా సాధారణంగా విషయంగా కనిపిస్తుంటుంది. అయితే, ఈ అలవాటుకు ఆరోగ్య పరమైన కొన్ని ప్రభావాలు ఉంటాయి. స్వీట్స్ తిన్న వెంటనే నీరు తాగడం శరీరంలోని జీర్ణ ప్రక్రియపై ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. 1. జీర్ణవ్యవస్థపై ప్రభావం: స్వీట్స్ తిన్న తరువాత నీరు తాగితే, జీర్ణ ప్రక్రియకు అంతరాయం కలిగే అవకాశముంది. తీపి పదార్థాలు కడుపులో ఆమ్ల స్రవణాన్ని పెంచుతాయి, ఇది జీర్ణ ప్రక్రియకు అవసరం. ఈ సమయంలో నీరు తాగడం ఆమ్లాన్ని నీరసం చేస్తుంది. తద్వారా ఆహారం జీర్ణమయ్యే గతి మందగిస్తుంది. ఫలితంగా అజీర్ణం, గ్యాస్ సమస్యలు తలెత్తవచ్చు. "భోజనం తినేటప్పుడు నీళ్లు ఎక్కువగా తాగుతున్నారా..?" 2. రక్త చక్కెర స్థాయులు: స్వీట్స్ తినడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయులు పెరుగుతాయి. వెంటనే నీరు తాగడం ద్వారా ఆ స్థాయిలు మరింత వేగంగా పెరగవచ్చు, ఇది మధుమేహ రోగులకు హానికరం కావచ్చు. ఇది తాత్కాలికంగా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచి, శక్తి తగ్గడాన్ని దారితీస్తుంది. 3. దంతాల సమస్యలు: స్వీట్స్ తిన్న వెంటనే నీరు తాగడం ద్వారా చక్కెరలు నేరుగా దంతాలకు అంటుకుని ఉండిపోతాయి. దీనివల్ల దంతాల క్షయం (టూత్ డికే)కి అవకాశం ఉంటుంది. 4. శరీర ఉష్ణోగ్రతలో మార్పు: స్వీట్స్ తినడం తర్వాత శరీర ఉష్ణోగ్రత స్వల్పంగా పెరుగుతుంది. ఈ సమయంలో నీరు తాగడం శరీర ఉష్ణోగ్రతలో అకస్మాత్తుగా మార్పునకు కారణమవుతుంది, ఇది కొన్నిసార్లు అసౌకర్యానికి దారి తీస్తుంది. "ంతీలతినిట ఐవతీతీతిలిజీశ్రీ..జైల్లో కేజ్రీవాల్ తిన్నది మూడు మామిడిపండ్లే: ఈడీ చీప్ అభియోగాలు" 5. ఆమ్లత్వం సమస్యలు: స్వీట్స్ తిన్న వెంటనే నీరు తాగితే కడుపులో ఆమ్లత్వం పెరగవచ్చు. ఇది అందులోని పీహెచ్ స్థాయిలను దెబ్బతీయడం ద్వారా జీర్ణ సంబంధిత సమస్యలను కలిగిస్తుంది. స్వీట్స్ తిన్న వెంటనే నీరు తాగడం అనేది చిన్న అలవాటుగా కనిపించినప్పటికీ, దీని వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. కాబట్టి, తగిన గ్యాప్ తీసుకోవడం ద్వారా శరీరానికి కావలసిన పోషణను సక్రమంగా అందించవచ్చు. స్వీట్స్ తిన్న తర్వాత 30 నిమిషాలు గ్యాప్ తీసుకోవడం మంచిది. చల్లటి నీరు కాకుండా గోరు వెచ్చని నీరు తీసుకోవడం జీర్ణానికి అనుకూలంగా ఉంటుంది. తేనె నీటిని లేదా హేర్బల్ టీని స్వీట్స్ తిన్న తర్వాత తీసుకోవడం మంచి పరిష్కారంగా ఉంటుంది.






# రోహిత్, కోహ్లీ గాయపడ్డ పులుల్లా బ్యాటింగ్ చేస్తున్నారు: భారత మాజీ క్రికెటర్



టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ తన బ్యాట్‌తో మరోసారి విమర్శకులకు సమాధానం చెప్పాడు. ఇంగ్లండ్‌తో చివరి వన్డేలో అద్భుత సెంచరీ చేసిన హిట్‌మ్యాన్.. తాజాగా వెస్టిండీస్‌తో రెండో వన్డేలోనూ శతకంతో చెలరేగాడు. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ సదగోపన్ రమేశ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. రోహిత్-అజిత్ అగార్కర్ మధ్య విభేదాలపై వచ్చిన వార్తలపై అతడు స్పందించాడు. వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్‌లో రోహిత్‌కు చోటు ఉండకూడదనే ఉద్దేశంతో అగార్కర్ ఉన్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయని.. అయితే హిట్‌మ్యాన్ వరుస సెంచరీలతో తన సత్తా చాటుతున్నాడని రమేశ్ పేర్కొన్నాడు.'వచ్చే ఏడాది ప్రపంచకప్ జట్టులో రోహిత్ ఉండకూడదని అజిత్ అగార్కర్ గట్టిగా భావించినట్లు వార్తలు వచ్చాయి. అందుకే ఆయన పదవీకాలం పొడిగించలేదని కూడా ప్రచారం జరిగింది. కానీ రోహిత్ మాత్రం వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమే అని పదే పదే నిరూపిస్తున్నాడు. 50 ఓవర్ల పాటు ఫీల్డింగ్ చేసిన తర్వాత కూడా సుదీర్ఘంగా బ్యాటింగ్ చేసి సెంచరీ చేయగలిగాడంటే అతడి ఫిట్‌నెస్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు రోహిత్ జట్టులో చోటుపై అగార్కర్ తన వైఖరిని చూసి బాధపడుతుండొచ్చు' అని సదగోపన్ రమేశ్ తన యూట్యూబ్ ఛానల్‌లో వ్యాఖ్యానించాడు.రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లీ కూడా అద్భుత ఫామ్‌లో ఉండటాన్ని రమేశ్ ప్రస్తావించాడు. ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు ఒకరినొకరు స్ఫూర్తిగా తీసుకుంటూ పరుగులు సాధిస్తున్నారని చెప్పాడు. 'ఇప్పుడు రోహిత్, విరాట్ మధ్య ఒక ప్యాటర్న్ కనిపిస్తోంది. ఒకరు సెంచరీ చేస్తే.. వెంటనే మరొకరు కూడా శతకంతో బదులిస్తున్నారు. ఇద్దరి మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉంది. ఇద్దరూ గాయపడిన పులుల్లా బ్యాటింగ్ చేస్తున్నారు. ఇలాంటి ఫ్లాట్ పిచ్‌పై, ఇలాంటి బౌలింగ్ దాడిపై రోహిత్ సెంచరీ చేయడం ఆశ్చర్యం కలిగించదు. అతడు ప్రస్తుతం ఎంతో ఆగ్రహంతో, దూకుడుగా బ్యాటింగ్ చేస్తున్నాడని స్పష్టంగా కనిపిస్తోంది' అని రమేశ్ పేర్కొన్నాడు.

# భారత్-పాక్ ఫైనల్‌కు వర్షం ముప్పు.. మ్యాచ్ రద్దయితే గోల్డ్ ఎవరికంటే?



ఆసియా క్రీడలు-2026లో క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్-పాకిస్థాన్ ఫైనల్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. పురుషుల క్రికెట్ విభాగంలో స్వర్ణ పతకం కోసం శనివారం దాయాది దేశాలు తలపడనున్నాయి. అయితే మ్యాచ్ జరిగే స్టేడియం పరిసర ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులు ఆటకు అడ్డంకిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.భారత్-పాక్ ఫైనల్‌కు వర్షం అంతరాయం కలిగించే అవకాశాలపై ప్రస్తుతం ఆసక్తి నెలకొంది. వాతావరణ పరిస్థితుల అంచనా ప్రకారం ఉదయం వర్షం పడే అవకాశం ఎక్కువగా ఉండగా.. మధ్యాహ్నానికి అది తగ్గే అవకాశముంది. ఉష్ణోగ్రత సుమారు 20 డిగ్రీల సెల్సియస్ ఉండొచ్చని అంచనా. మ్యాచ్ జరగాల్సిన సమయంలో వర్షం పూర్తిగా తగ్గకపోతే ఇరు జట్లకు ఇబ్బందులు తప్పవు. దీంతో మ్యాచ్ రద్దయితే స్వర్ణ పతకం ఎవరికి దక్కుతుందనే చర్చ మొదలైంది.2023 హాంగ్‌జౌ ఆసియా క్రీడల్లోనూ పురుషుల క్రికెట్ ఫైనల్‌కు వర్షం అడ్డంకిగా మారింది. భారత్-అఫ్గానిస్థాన్ మధ్య జరిగిన ఫైనల్ ఒక్క బంతి కూడా పడకుండానే రద్దైంది. అప్పట్లో మెరుగైన టీ20 ర్యాంకింగ్ ఆధారంగా భారత్‌ను విజేతగా ప్రకటించారు. అయితే 2026 ఆసియా క్రీడల్లో అలాంటి నిబంధన లేదు. ప్రస్తుత నిబంధనల ప్రకారం భారత్-పాకిస్థాన్ ఫైనల్ ఎలాంటి ఫలితం లేకుండా పూర్తిగా రద్దయితే.. స్వర్ణ పతకాన్ని ఇరు జట్లు పంచుకోనున్నాయి. అంటే భారత్, పాకిస్థాన్ రెండింటినీ సంయుక్త విజేతలుగా ప్రకటిస్తారు.ఆసియా క్రీడల క్రికెట్ చరిత్రలో భారత్, పాకిస్థాన్ పురుషుల జట్లు ఇప్పటివరకు తలపడలేదు. 2023 హాంగ్‌జౌ క్రీడల తర్వాత భారత్ ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనూ పాక్‌తో మ్యాచ్ పడలేదు. ఇప్పుడు తొలిసారి ఆసియా క్రీడల వేదికపై దాయాది దేశాలు స్వర్ణం కోసం పోటీ పడుతున్నాయి. 2023లో గెలిచిన స్వర్ణాన్ని నిలబెట్టుకోవాలని భారత్ భావిస్తుండగా.. పాకిస్థాన్ తొలిసారి ఆసియా క్రీడల క్రికెట్‌లో పసిడి సొంతం చేసుకోవాలని చూస్తోంది.

# రోహిత్ భాయ్ ఇంటికెళ్లి కెప్టెన్సీపై సలహాలు తీసుకున్నా: ఆయుశ్ మాత్రే

భారత అండర్-19 జట్టు ప్రపంచకప్-2026ను కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఫైనల్లో ఇంగ్లండ్‌ను 100 పరుగుల తేడాతో ఓడించిన భారత్.. రికార్డు స్థాయిలో ఆరోసారి టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ విజయంతో యువ కెప్టెన్ ఆయుశ్ మాత్రే పేరు కూడా మార్మోగింది. అయితే తాను కెప్టెన్‌గా రాణించడంలో టీమిండియా సీనియర్ ప్లేయర్, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఇచ్చిన సలహాలు ఎంతగానో ఉపయోగపడ్డాయని మాత్రే తాజాగా వెల్లడించాడు'ఐపీఎల్ తర్వాత నన్ను అండర్-19 కెప్టెన్‌గా ఎంపిక చేశారు. అప్పట్లో కెప్టెన్సీ గురించి నాకు పెద్దగా తెలియదు. అందుకే రోహిత్ భాయ్‌కు మెసేజ్ చేశాను. ఐపీఎల్ సమయంలో ఏదైనా మాట్లాడాలనిపిస్తే కాల్, మెసేజ్ చేయొచ్చని ఆయన అప్పటికే చెప్పారు. దీంతో ఆయనకు కాల్ చేసి కలిసి మాట్లాడాలని ఉందని చెప్పాను. దాంతో తన ఇంటికి రమ్మన్నారు. అక్కడ చాలా సేపు ఆయనతో మాట్లాడాను. కెప్టెన్‌గా జట్టును ఎలా నడిపించాలి? ఆటగాళ్లను ఎలా హ్యాండిల్ చేయాలి? వంటి విషయాలను చాలా చక్కగా వివరించారు.



ఎంతో సమయం కేటాయించి మాట్లాడారు. మా నాన్నతో కూడా దాదాపు అరగంట మాట్లాడారు. ఆయన చాలా సింపుల్‌గా ఉంటారు. ఎప్పుడూ మాట్లాడేందుకు అందుబాటులో ఉంటారు' అని మాత్రే వెల్లడించాడు.చెన్నై సూపర్ కింగ్స్‌లో తన అనుభవాల గురించి కూడా ఆయుష్ మాత్రే ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. సీఎస్కే మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీని తొలిసారి ప్రత్యక్షంగా చూసినప్పుడు భయపడ్డానని చెప్పాడు. 'మాహీ భాయ్‌ను తొలిసారి ప్రత్యక్షంగా చూసినప్పుడు నిజంగా భయపడ్డాను. ఇప్పటికీ కొంచెం ఆ భావన ఉంటుంది. ఆయన అందరితో చాలా స్వేచ్ఛగా మాట్లాడతారు. కానీ ఆయన ఒక లెజెండ్. ఆయనతో ఫొటో దిగాలని అనుకున్నా.. ఎలా వెళ్లి మాట్లాడాలో అర్థం కాలేదు. ట్రయల్స్‌లో చివరి రోజు ధైర్యం చేసి వెళ్లాను. ఆయనతో ఫొటో దిగాను. అయితే పెద్దగా మాట్లాడలేదు. కేవలం ఫొటో మాత్రమే తీసుకున్నా' అని ఆయుశ్ మాత్రే వివరించాడు.

# రెడ్ బాల్ క్రికెట్‌కు చాహల్ గుడ్‌బై.. ఫస్ట్ క్లాస్ ఆటకు స్వస్తి!

టీమిండియా స్టార్ స్పిన్నర్ యజువేంద్ర చాహల్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. తనకు ఎంతో ఇష్టమైన టెస్టు జెర్సీ ని ధరించే కల ఇక సాధ్యం కాదని గ్రహించిన చాహల్, రెడ్ బాల్ క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. అయితే వన్డేలు,



టీ20ల వంటి పరిమిత ఓవర్ల ఫార్మాట్లలో మాత్రం ఆటను కొనసాగిస్తానని స్పష్టం చేశాడు.తన రిటైర్మెంట్ ప్రకటనలో చాహల్ ఎమోషనల్ అయ్యాడు. 'నేను మొదట పట్టుకున్నది రెడ్ బాల్‌నే. అప్పుడు నా వయసు 10 ఏళ్లు. ఓపిక, వ్యక్తిత్వం, పోరాట పటిమ అంటే ఏమిటో నాకు రెడ్ బాల్ క్రికెటే నేర్పింది. ప్రతి పరుగు కోసం, వికెట్ కోసం గంటల తరబడి పోరాడటంలో ఉన్న నిజమైన సంతోషాన్ని ఇందులో ఆస్వాదించాను. లార్డ్స్ మైదానంలో ఆడిన ఫస్ట్ క్లాస్ మ్యాచ్ నా కెరీర్‌కు ఆఖరిది. దేశం తరఫున టెస్టులు ఆడాలనేది నా డ్రీమ్. అది నెరవేరకపోయినా నా ఈ ప్రయాణం పట్ల పూర్తి సంతృప్తితో ఉన్నాను. అయితే నా క్రికెట్ ప్రయాణం ఇక్కడితో ముగిసిపోలేదు' అని చాహల్ పేర్కొన్నాడు.2009లో హర్యానా తరఫున ఫస్ట్ క్లాస్ అరంగేట్రం చేసిన చాహల్, 17 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో డొమెస్టిక్, కౌంటీ క్రికెట్‌లలో కలిపి 49 మ్యాచ్‌లు ఆడాడు. 32.27 సగటుతో మొత్తం 148 వికెట్లు పడగొట్టాడు. భారత్ తరఫున 72 వన్డేలు, 80 టీ20లు ఆడిన ఈ స్టార్ లెగ్ స్పిన్నర్, 2024 టీ20 ప్రపంచకప్ విజేత భారత జట్టులోనూ సభ్యుడిగా ఉన్నాడు. భారత్ తరఫున చివరిగా ఆగస్టు 2023లో వెస్టిండీస్‌పై టీ20 మ్యాచ్ ఆడిన చాహల్, వైట్ బాల్ ఫార్మాట్లలో రాబోయే సిరీస్‌ల కోసం ప్రత్యేక దృష్టి సారించనున్నాడు.

# ఆసియా క్రీడలు 2026: భారత్‌కు పర్వీన్ హుడా పసిడి కానుక!

ఆసియా క్రీడలు 2026లో భారత అథ్లెట్ల పసిడి పరంపర కొనసాగుతోంది. మహిళల బాక్సింగ్‌లో స్టార్ బాక్సర్ లవ్లీనా బోర్గోహైన్ స్వర్ణం సాధించిన సంబరాల్లో ఉండగానే మరో స్టార్ బాక్సర్ పర్వీన్ హుడా భారత ఖాతాలో మరో బంగారు పతకాన్ని చేర్చింది. మహిళల 65 కేజీల బాక్సింగ్ విభాగం ఫైనల్లో పర్వీన్ అద్భుత ప్రదర్శనతో మెరిసి భారత్‌కు 13వ బంగారు పతకాన్ని అందించింది.చైనీస్ తైపీకి చెందిన సీన్ చిన్ చెన్‌తో తుదిపోరు అత్యంత రసవత్తరంగా సాగింది. ప్రారంభం నుంచే ఇద్దరూ హోరాహోరీగా తలపడ్డారు. తొలి రౌండ్‌లో చెన్ దూకుడుగా ఆడుతూ కొన్నిబలమైన పంచ్‌లు విసిరి ఆధిపత్యం ప్రదర్శించే యత్నం చేసింది. అయితే పర్వీన్ కూడా తగ్గేదేలే అన్నట్లు ప్రత్యర్థిపై బలమైన పంచులతో ప్రతిఘటించింది. చివరి రౌండ్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ పోరులో పర్వీన్ తన రింగ్ వ్యూహాలతో, తనదైన ఆటతో ఆకట్టుకుంది.ఆఖరి నిమిషం వరకు ఉత్సాహంగా పోరాడి 3-2 స్ప్లిట్ డెసిషన్‌తో హుడా విజేతగా నిలిచింది. పర్వీన్ సాధించిన స్వర్ణం భారత్‌కు 13వది. మరోవైపు పురుషుల 80 కేజీల బాక్సింగ్ విభాగంలో భారత



బాక్సర్ అంకుశ్ పంఘల్ కూడా స్వర్ణం సాధించాడు. ఫైనల్‌లో 4-0 తేడాతో తన ప్రత్యర్థి దక్షిణ కొరియాకు చెందిన కిమ్ మిన్‌సూయింగ్‌పై విజయం సాధించాడు.భారత రెజ్లర్ సుజీత్ సూపర్ పట్టుతో బంగారు పతకం సొంతం చేసుకున్నాడు. ఆరంభంలో ఒలింపిక్ ఛాంపియన్, తజకిస్థాన్‌కు చెందిన కుదీవ్ పైచేయి సాధించాడు. ఆ తర్వాత సుజీత్ పుంజుకొని.. తజికిస్థాన్ రెజ్లర్‌ను దెబ్బ కొట్టాడు. చివరికి 10-9 తేడాతో సుజీత్ పైచేయి సాధించి బంగారు పతకాన్ని గెలిచాడు. మొత్తంగా ఇవాళ(శుక్రవారం)ఒక్కరోజే భారత్ ఖాతాలో నాలుగు గోల్డ్ మెడల్స్ చేరాయి.

# అఫ్గాన్ ప్లేయర్‌పై కాసుల వర్షం... కోట్లు ఖర్చు చేసిన ముంబై!



దుబాయ్ వేదికగా ఇంటర్నేషనల్ లీగ్ టీ20(ఐఎల్‌టీ2026)వేలం జరిగింది. ఈ అక్షన్‌లో అఫ్గానిస్తాన్ పేసర్ ఫజల్హక్ ఫరూఖీకు జాక్ పాట్ తగిలింది. ఈ వేలంలో 3,80,000 యూఎస్ డాలర్ల (భారత కరెన్సీలో రూ. 3.6 కోట్లు)కు ముంబై ఇండియన్స్ ఎమిరేట్స్ సొంతం చేసుకుంది. తద్వారా ఐఎల్‌టీ20 చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడైన ఆటగాడిగా ఫరూఖీ నిలిచాడు.ఈ రికార్డు ఫరూఖీ కంటే ముందు వెస్టిండీస్ ఆటగాడు ఆండ్రీ ఫ్లెచర్ పేరిట ఉండేది.ఐఎల్‌టీ సీజన్ 4 వేలంలో ఫ్లెచర్‌ను 2,60,000 డాలర్ల(రూ. 2.45 కోట్లు)కు ఎంఐ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. తాజాగా ముంబై ఇండియన్స్ ఎమిరేట్స్ ఫరూఖీపై భారీ మొత్తాన్ని వెచ్చించి తమ రికార్డును తామే బద్దలు కొట్టింది. కాగా ఐపీఎల్ ఫ్రాంచైజీ ముంబై ఇండియన్స్ యాజమాన్యం, ఎంఐ ఎమిరేట్స్ యాజమాని ఒక్కరే కావడం గమనార్హం.మరోవైపు ఇదే వేలంలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్, అఫ్గానిస్థాన్ వికెట్ కీపర్ బ్యాటర్ రహ్మానుల్లా గుర్బాజ్‌లకు భారీ ధరకు అమ్ముపోయారు. లివింగ్‌స్టోన్‌ను 350,000 డాలర్ల(రూ. 3.36 కోట్లు)కు, గుర్బాజ్‌ను 310,000 (దాదాపు రూ. 3 కోట్లు) గల్ఫ్ జెయింట్స్ తమ 'రైట్-టు-మ్యాచ్' ఆప్షన్‌ను ఉపయోగించి సొంతం చేసుకున్నాయి.ఇదే వేలంలో సౌతాఫ్రికా మాజీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్‌ను దక్కించుకోవడానికి ఫ్రాంచైజీల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. చివరికి దుబాయ్ క్యాపిటల్స్ అతడిని 3,00,000 డాలర్ల భారీ ధరకు సొంతం చేసుకుంది. మొత్తంగా ఫరూఖీ భారీ ధర పలకడంతో ఈ లీగ్‌లో పేసర్లకు ఎంత డిమాండ్ ఉందో అర్థమవుతుందని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# బాక్సింగ్‌లో లవ్లీనా సంచలనం.. భారత్‌కు మరో పసిడి

ఆసియా క్రీడలు 2026లో శుక్రవారం భారత్ ఖాతాలో రెండో పసిడి పతకం వచ్చి చేరింది. భారత స్టార్ బాక్సర్ లవ్లీనా బొర్గొహెయిన్.. మహిళల 75 కేజీల విభాగంలో స్వర్ణ పతకం సాధించింది. ఫైనల్ పోరులో చైనాకు చెందిన బావో జియాపై సంచలన ప్రదర్శనతో పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది. అయితే ఈరోజు లవ్లీనా పుట్టిన రోజు కావడం విశేషం. బర్త్ డే నాడు తనకు తాను గొప్ప బహుమతి ఇచ్చుకోవడమే కాకుండా దేశానికి పతకం అందించిందంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.ఆసియా క్రీడల్లో లవ్లీనాకు ఇదే తొలి స్వర్ణ పతకం కావడం విశేషం. భారత మహిళల బాక్సింగ్ చరిత్రలో ఇది రెండో ఆసియా క్రీడల స్వర్ణం. అంతకుముందు 2014లో దిగ్గజ బాక్సర్ మేరీ కోమ్ మాత్రమే మహిళల బాక్సింగ్‌లో భారత్‌కు పసిడి పతకాన్ని అందించింది.ఫైనల్ పోరు ఆరంభం నుంచే లవ్లీనా వ్యూహాత్మకంగా బాక్సింగ్ చేసింది. ప్రత్యర్థి దాడులను సమర్థంగా ఎదుర్కొంటూ తనకు అనుకూలంగా మ్యాచ్‌ను మలుచుకుంది. ముఖ్యంగా మూడో రౌండ్‌లో లవ్లీనా అద్భుతంగా రాణించింది. బావో జియాకి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ప్రత్యర్థి పంచ్‌లను తప్పించుకుంటూ ఆధిపత్యం ప్రదర్శించింది. మూడో రౌండ్‌లో లవ్లీనా ప్రదర్శనతో బావో జియాకి తిరిగి మ్యాచ్‌లోకి వచ్చే అవకాశం లేకుండా పోయింది. దీంతో జడ్జిలంతా లవ్లీనా వైపే మొగ్గుచూపారు. ఏకగ్రీవ నిర్ణయంతో విజేతగా ప్రకటించడంతో భారత బాక్సర్ ఆనందంలో మునిగిపోయింది.

# సినిమా



## మిజ్వాన్ స్టేజ్‌పై గ్లామర్ షో.. అలియా-విక్కీ లుక్స్ హాట్ టాపిక్

బాలీవుడ్ క్యూట్ క్వీన్ అలియా భట్ తాజాగా పంచుకున్న ట్రెడిషనల్ ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. మిజ్వాన్ వెల్ఫేర్ సొసైటీ 15 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని ముంబైలో జరిగిన గ్రాండ్ ఫ్యాషన్ షోలో అలియా భట్, విక్కీ కౌశల్ కలిసి సందడి చేశారు. స్థానిక చేనేత కళాకారులకు అండగా నిలుస్తున్న ఈ గొప్ప వేడుకలో అలియా ధరించిన ఐవరీ చీకన్ కారి ఔట్‌ఫిట్, విక్కీ రాయల్ బంద్ గలా లుక్ నెటిజన్లను అవాక్కయ్యేలా చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ అద్భుతమైన ఫోటోలు ఇంటర్నెట్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. మనీష్ మల్హోత్రా డిజైన్ చేసిన ఐవరీ చీకన్ కారి ఔట్‌ఫిట్: ఈ ప్రత్యేక ఫ్యాషన్ షో కోసం అలియా ప్రసిద్ధ డిజైనర్ మనీష్ మల్హోత్రా రూపొందించిన కస్టమ్ ఐవరీ చీకన్ కారి చీర-శైలి ఎన్‌సెంబుల్‌ను ఎంచుకుంది. ఇక క్లిష్టమైన ఫ్లోరల్ ఎంబ్రాయిడరీ, మెరిసే ఎంబెల్లిష్మెంట్స్‌తో కూడిన స్కల్ప్టెడ్ గౌన్-సారీకి మ్యాచింగ్‌గా క్రాఫ్డ్ బ్రాలెట్ ధరించింది. తలపై చీర కొంగును కప్పుకుని రాయల్ ప్రిన్సెస్ లా కనిపిస్తూ అందరి చూపును తనవైపు తిప్పుకుంది. స్టేట్‌మెంట్ జ్యువెలరీ అండ్ విక్కీ కౌశల్ రాయల్ లుక్: ఈ ట్రెడిషనల్ లుక్‌కు మరింత అందాన్ని తెచ్చేలా అలియా హెవీ పెర్ల్ అండ్ గోల్డ్ చోకర్ నెక్లెస్, మ్యాచింగ్ డ్రాప్ ఇయర్ రింగ్స్, నుదుట మాంగ్ తిక్క ధరించి అచ్చం దేవకన్యలా మెరిసిపోయింది. ఇక ఆమె పక్కన విక్కీ కౌశల్ రిచ్ నేవీ బ్లూ వెల్వెట్ రాయల్ బంద్ గలా ధరించి రాజసంగా కనిపిస్తూ ఇద్దరి జోడీ ప్రేక్షకులను కట్టిపడేసింది. 'రాజీ' సినిమా తర్వాత వీరిద్దరూ మరోసారి కలిసి కనిపించడంతో ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. . ది ప్యారడైజ్ కుక్క అలియా



'జిగ్రా', 'ఆల్ఫా' సినిమాల జోరు : కెరీర్ పరంగా అలియా భట్ వరుస క్రేజీ ప్రాజెక్టులతో దూసుకెళ్తోంది. ఇక యాక్షన్-థ్రిల్లర్ 'జిగ్రా', జఖీఈ స్పై యూనివర్స్ నుంచి వచ్చిన 'ఆల్ఫా' చిత్రాలతో అలియా బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటింది. మరోవైపు విక్కీ కౌశల్ 'బ్యాడ్ న్యూజ్', చారిత్రాత్మక బయోపిక్ 'ఛావా' చిత్రాలతో బ్లాక్‌బస్టర్ హిట్లు అందుకున్నాడు. 'లవ్ అండ్ వార్' కోసం ఆసక్తిగా ఎదురుచూపులు: దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ తీస్తున్న 'లవ్ ఁ వార్' చిత్రంలో అలియా భట్, విక్కీ కౌశల్ మరోసారి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.ఇక సాంప్రదాయ కళను గౌరవిస్తూ ఫ్యాషన్ ప్రపంచంలో తమదైన ముద్ర వేస్తున్న అలియా-విక్కీ జంట, రాబోయే రోజుల్లో వెండితెరపై కూడా ప్రేక్షకులను ఇలాగే అలరించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## మళ్ళీ అమ్మ సెంటిమెంట్ తో పూరి.. ఏం చెప్పబోతున్నాడు




పూరీ జగన్నాథ్.. పేరు వింటేనే ఒక డిఫరెంట్ మేనరిజం, రా యాటిట్యూడ్ గుర్తొస్తాయి. ఆయన హీరోలు సమాజంతో గొడవ పడే విధానం చాలా కొత్తగా ఉంటుంది. కానీ ఈసారి పూరీ తన ట్రాక్ మార్చాడని తెలుస్తోంది. వరుస అప్డేట్స్ తో హీరో బిచ్చగాడిగా ఎలా మారాడు అనే కోణంలో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్నాడు. 'స్లమ్‌డాగ్ 33 టెంపుల్ రోడ్' అనే టైటిల్ తోనే తన మార్క్ చూపించాడు. ఇక లేటెస్ట్ గా మరో గ్లింప్స్ వదిలారు. ఇందులో హీరో యాటిట్యూడ్ కన్నా ఎక్కువగా, ఒక బలమైన మదర్ సెంటిమెంట్ చుట్టూ కథను తిప్పబోతున్నట్లు హింట్ ఇచ్చారు. పూరి సినిమాల్లో మదర్ సెంటిమెంట్ కూడా డిఫరెంట్ గానే ఉంటుంది. చిరుత, అమ్మ నాన్న ఓ తమిళ అమ్మాయి, లోఫర్, రోగ్, లైగర్.. ఇలా ఎక్కువ సినిమాల్లో అమ్మ ఎమోషన్ ను హైలెట్ చేశారు. ఇక ఈ సినిమాలో సీనియర్ నటి జరీనా వహాబ్ తల్లిగా 'జుబేదా' అనే పాత్రలో నటిస్తున్నారు. విడుదలైన గ్లింప్స్‌లో ఆమె క్యారెక్టర్ ను పరిచయం చేసిన విధానం గుండెను మెలిపెట్టేలా ఉంది. ట్రైన్ కింద తలపెట్టి చనిపోదాం అనుకున్నా, ఆ ధైర్యం సరిపోలేదని, ఆకలితో ప్రాణాలు పోతుంటే ఆఖరికి తన చేతులు అదుక్కోవడానికి ముందుకొచ్చాయని జుబేదా పాత్ర చెప్పే డైలాగ్స్ చాలా బరువైన ఎమోషన్‌ను క్యారీ చేస్తున్నాయి. దీని తర్వాత విజయ్ సేతుపతి ఎంట్రీ ఇవ్వడం చూస్తుంటే తల్లి కోసం ఏమైనా చేస్తాడా అనే క్యూరియాసిటీ క్రియేట్ అయ్యింది. 'అమ్మ ఉన్నది అన్నం పెట్టడానికి, అదుక్కోవడానికి కాదు' అని పూరి వాయిస్ ఓవర్ హైలెట్ అయ్యింది. అంటే ఆకలి కోసం బిచ్చగత్తెగా మారిన ఒక తల్లి, ఆ తల్లి పడే బాధను చూడలేక రగిలిపోయే కొడుకు.. ఈ ఇద్దరి మధ్య పూరీ జగన్నాథ్ ఎలాంటి కథను రాశాడో అని ఆలోచిస్తే చాలా ఆసక్తికరంగా అనిపిస్తుంది. కచ్చితంగా ఈసారి పూరీ తన మార్క్ మాస్ ఎలిమెంట్స్‌కు ఒక గట్టి సెంటిమెంట్‌ను జోడించబోతున్నట్లు కనిపిస్తోంది. చివరగా ఇస్మార్ట్ శంకర్ లాంటి ఊర మాస్ సినిమాతో హిట్ కొట్టిన పూరీ, ఆ తర్వాత వరుస పరాజయాలతో ఇబ్బంది పడ్డాడు. కానీ ఈసారి ఆ తప్పులు జరగకుండా చాలా జాగ్రత్తలు తీసుకున్నట్లు ఈ గ్లింప్స్ క్వాలిటీ చూస్తే తెలుస్తోంది. ముఖ్యంగా పూరీ డైలాగ్స్‌లో ఉండే పదును ఈ వీడియోలోనూ తగ్గలేదు. ఛార్మి కౌర్, జేబీ మోషన్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాతో పూరీ మళ్లీ తన పాత ఫామ్‌ను అందుకుంటాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. మరి ఈ ప్రయోగం ఎలాంటి రిజల్ట్ ఇస్తుందో చూడాలి. టబు కూడా ఇందులో ఒక కీలక పాత్రలో నటిస్తున్నారు.

## ది ప్యారడైజ్.. తేల్చుకునే టైమొచ్చింది

ఒక వర్గం ఫస్ట్ హాఫ్ బాగుందని, మరో వర్గం సెకండ్ హాఫ్ దారుణంగా ఉందని చెబుతోంది. హీరో రోల్ బాగుందని కొందరు అంటుంటే, స్క్రీన్‌ప్లే అర్థం కాలేదని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇలా రకరకాల రియాక్షన్స్ మధ్యనే ది ప్యారడైజ్ తన తొలి వీకెండ్‌ను పూర్తి చేసుకుంది. ఓపెనింగ్స్ విషయంలో మాత్రం టీమ్ సంతృప్తిగానే ఉన్నట్లు కనిపిస్తోంది. ఇక సోమవారం నుంచి సినిమా అసలు బలం బయటపడే టైమ్ వచ్చింది. వీకెండ్‌లో పరిస్థితి కొంచెం వేరు. కొత్త సినిమా, పెద్ద హీరో, హైప్ ఉంటే



టాక్ పూర్తిగా క్లియర్ కాకపోయినా థియేటర్‌కు వెళ్లే వాళ్లు ఉంటారు. శని, ఆదివారాల్లో ఫ్యామిలీ ఆడియన్స్ కూడా ఎక్కువగా బయటకు వస్తారు. అందుకే మొదటి నాలుగు రోజుల నంబర్లు సినిమాకు బలమైన స్టార్ట్ ఇచ్చినా, అదే స్పీడ్ వీక్‌డేస్‌లో కొనసాగుతుందా అన్నదే ఇప్పుడు అసలైన విషయం. ఇప్పటికే వరల్డ్‌వైడ్‌గా వంద కోట్లకు పైగా గ్రాస్ వచ్చినట్లు అంచనాలు ఉన్నాయి. థియేట్రికల్ బిజినెస్ దాదాపు సగానికి పైగా వరకు రికవరీ అయినట్లు కూడా ట్రేడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అంటే సినిమా ఇంకా పూర్తిగా సేఫ్ జోన్‌లోకి వెళ్లలేదు. మిగిలిన భాగం రావాలంటే సోమవారం నుంచి వచ్చే షేర్ చాలా అవసరం. ఇక్కడే పబ్లిక్ టాక్ చాలా ముఖ్యం. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ చేసే పుష్, మీమ్స్, క్లిప్స్ ఒక స్థాయి వరకు బజ్ నిలబెడతాయి. కానీ సోమవారం టికెట్ కొనేవాడు హడావుడి కోసం వెళ్లడు. సినిమా చూడాలనిపిస్తేనే వెళ్తాడు. అందుకే మిక్స్ టాక్ మధ్య నిజంగా ఎంతమంది ప్రేక్షకులను థియేటర్‌కు లాగగలిగిందో ఇప్పుడు షో వారీగా తెలుస్తుంది. హిందీ, కర్ణాటక, ఓవర్సీస్ మార్కెట్లు ఇప్పటికే తమ వంతు సపోర్ట్ ఇచ్చాయి. కానీ పెద్ద థియేట్రికల్ బిజినెస్ ఉన్న ఏపీ, తెలంగాణాలో వీకెండ్ హోల్డ్ బలంగా ఉండటం మాత్రం మరింత అవసరం. అక్కడ వచ్చే డ్రాప్ మొత్తం రికవరీ మీద ప్రభావం చూపిస్తుంది. అందుకే ప్యారడైజ్‌కు ఇప్పుడు పోస్టర్లు, హ్యాష్‌ట్యాగ్స్ కంటే సోమవారం కలెక్షన్స్ ముఖ్యం.

### ఎన్నేళ్లో వేచిన కాంబో.. ఇంత చప్పగానా?

తెలుగు ప్రేక్షకులు ఎంతో కోరుకున్న కాంబినేషన్.. విక్టరీ వెంకటేష్, త్రివిక్రమ్ శ్రీనివాస్‌లది. రచయితగా దగ్గుబాటి హీరోకు నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి లాంటి మరపురాని సినిమాలు ఇచ్చిన త్రివిక్రమ్.. దర్శకుడితో వెంకీతో సినిమా తీస్తే చూడాలని ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్నారు వీళ్లిద్దరి అభిమానులు. దశాబ్దం కిందటే వీరి కలయికలో సినిమాను అనౌన్స్ చేశారు కానీ.. ఎందుకో అది ముందుకు కదల్లేదు. తర్వాత ఇదిగో అదిగో అనుకుంటూనే ఏళ్లు గడిచిపోయాయి. ఎట్టకేలకు ఈ ఏడాది వీరి కలయికలో సినిమా మొదలైంది. 'ఆదర్శ కుటుంబం' అనే ఆకర్షణీయ టైటిల్ పెట్టి సినిమాను సెట్స్ మీదికి తీసుకెళ్లాడు త్రివిక్రమ్. ఐతే ఎన్నో ఏళ్ల ఎదురు చూసిన సినిమా ఒక రేంజిలో ఉంటుందని.. ప్రోమోలు అదిరిపోతాయని.. రిలీజ్ టైంకి దీని హైప్ కూడా వేరే లెవెల్‌కు చేరుతుందని ఆశించారు అభిమానులు. కానీ ఇప్పటికైతే అంచనాలకు చాలా దూరంలోనే ఉంది 'ఆదర్శ కుటుంబం'. ఈ సినిమా నుంచి ఇంతకుముందు రిలీజ్ చేసిన క్యారెక్టర్ ఇంట్రో వీడియోలు కానీ.. టీజర్ కానీ అనుకున్నంత కిక్కు ఇవ్వలేకపోయాయి. త్రివిక్రమ్ మార్కు వాటిలో మిస్సయిందనే ఫీలింగ్ కలిగింది. కథ పరంగా కూడా ఏమంత ఎగ్జైట్మెంట్ కనిపించలేదు. ఎన్నోసార్లు చూసిన స్టోరీనే ఇటు అటు తిప్పి తీశాడా అనిపించేలా ఉన్నాయి ప్రోమోలు. త్రివిక్రమ్ కంటే అనిల్ రావిపూడినే వెంకీతో చేసిన సినిమాలకు ఎక్కువ హైప్ క్రియేట్ చేయగలిగాడనే ఫీలింగ్ కలిగింది.

## 'వారణాసి'తో తెలుగు బాక్సాఫీస్‌కు కొత్త బెంచ్‌మార్క్!

రాజమౌళి సినిమా రిలీజ్‌కు ఇంకా టైమ్ ఉన్నా 'వారణాసి' బిజినెస్ లెక్కలు మాత్రం ఇప్పటికే టాలీవుడ్‌లో పెద్ద టాపిక్‌గా మారుతున్నాయి. మహేష్ బాబు హీరోగా వస్తున్న ఈ సినిమా తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ రైట్స్ రూ.270 కోట్లకు పైగా వెళ్లే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. కొన్ని ట్రేడ్ రిపోర్ట్స్ అయితే ఈ లెక్క ఇంకా పైకి వెళ్లొచ్చని చెబుతున్నాయి. దసరా తర్వాత ఏరియాల వారీ డీల్స్‌పై పూర్తి క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉందట. ఒక్రీజీ చీవజీత - డ్యాన్సర్స్ వివాదం :ఫెడరేషన్ అధ్యక్షుడిపై జానీ మాస్టర్ వర్గం ప్రతిదాడి! ఈ నంబర్ ఎందుకు అంత పెద్దదంటే.. ' తెలుగు రాష్ట్రాల ప్రీ రిలీజ్ బిజినెస్ దాదాపు రూ.224 కోట్ల వరకు వెళ్లింది. 'పుష్ప 2' విషయంలో ట్రేడ్ లెక్కలు రూ.213 నుంచి రూ.220 కోట్ల మధ్య ఉన్నాయి. ఇప్పుడు 'వారణాసి' రూ.270 కోట్ల మార్క్ అంటే మామూలు విషయం కాదు. టాలీవుడ్ మార్కెట్ వాల్యూ మరో 50 కోట్ల వరకు ఎక్కువ రేంజ్‌లోకి వెళ్లినట్టే. అదే జరిగితే తెలుగు మార్కెట్‌లో కొత్త బెంచ్‌మార్క్ పడినట్టే. అయితే బిజినెస్ లెక్కలు కంటే ఆ సినిమాలు చివరకు ఎంత తెచ్చాయన్నది ఇంకా ఇంట్రెస్టింగ్. ' తెలుగు రాష్ట్రాల్లో ఫుల్ రన్‌లో సుమారు రూ.269.8 కోట్ల షేర్ సాధించింది. 'పుష్ప 2' కూడా సుమారు రూ.213 కోట్ల షేర్ వరకు వెళ్లింది. ఇప్పుడు 'వారణాసి' బిజినెస్సే రూ.270 కోట్లకు పైగా పెట్టుకుంటే, బయ్యర్లు సేఫ్ కావాలంటే ఇక్కడ ఇప్పటివరకు చూసిన రికార్డ్ షేర్‌ను కూడా దాటాల్సిన పరిస్థితి వస్తుంది. అందుకే ఈసారి తెలుగు రాష్ట్రాల్లో ఎన్నడూ చూడని నెంబర్స్ రావొచ్చనే అంచనాలు మొదలయ్యాయి. ఒమహేష్ బాబు మార్కెట్‌కు రాజమౌళి బ్రాండ్ కలవడం ఈ లెక్కలకు అసలు బలం. " తర్వాత రాజమౌళి పేరు ఇండియా దాటి ఇంటర్నేషనల్ మార్కెట్‌లో కూడా బలంగా వెళ్లింది. మహేష్‌కు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న బేస్ గురించి చెప్పక్కర్లేదు. ఈ ఇద్దరి కాంబినేషన్‌కు ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ లాంటి పేర్లు కూడా చేరడంతో 'వారణాసి' మొదటి నుంచే పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌గా నిలబడుతోంది. మరోవైపు భారీ రేట్లకు రైట్స్ తీసుకునే బయ్యర్లకు మొదటి వీకెండ్ ఓపెనింగ్స్ మాత్రమే సరిపోవు. రూ.270 కోట్లకు పైగా బిజినెస్ జరిగితే సినిమా లాంగ్ రన్‌లో కూడా అదే స్థాయి ఊపు చూపించాల్సి ఉంటుంది. టికెట్ రేట్లు, అదనపు షోలు, హాలిడే అడ్వాంటేజ్, రిపీట్ ఆడియన్స్.. అన్నీ కలిసి వస్తేనే ఆ రేంజ్ రికవరీ సాధ్యమవుతుంది. అందుకే ఈ బిజినెస్ నెంబర్ రికార్డ్‌తో పాటు పెద్ద టార్గెట్‌ను కూడా తీసుకొస్తోంది. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి పూర్తి స్థాయి ప్రమోషన్ కూడా మొదలుకాలేదు










Printed by Published by KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH on behalf of KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH, Printed at and Published at 1-7-750/1-3, F 103 and 102, ST. PIOUS SCHOOL ROAD, Sruthi Sadan Apts, Ramnagar, Hyderabad-500020, Telangana. Editor RAGHURAMA RAJU KALIDINDI. PRGI NUMBER TGTEL/25/A3603, CELL : 9849379430, MAIL ID: kingdailynewspaper@gmail.com